షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 31 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

# ట్యాంక్ బండ్ చుట్టూ స్కైవాక్

- రాష్ట్రం మొత్తం పర్యాటక వలయం
- రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేలా ప్రణాళికలు
- అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- ఫిబ్రవరి 10లోగా పర్యాటక విధానాన్ని సిద్ధం చేయాలని స్పష్టీకరణ
- పర్యాటకరంగం నుంచి వచ్చే ఆదాయం పెరిగితేనే తెలంగాణ ఆర్థిక వ్యవస్థ మరో దశకు చేరుకుంటుంది
- ఎకో టూరిజానికి అవసరమైన ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేసేలా ప్రణాళికలు
- ఆదిలాబాద్, వరంగల్, నాగార్జున సాగర్ వంటి ప్రాంతాల్లో ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేసేలా ప్రణాళికలు



హైదరాబాద్

తెలంగాణలో ఉన్న సమగ్ర పర్యాటక విధానాన్ని ఫిబ్రవరి 10లోగా సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పర్యాటక ప్రదేశాలు, అభయారణ్యాలు, ఆలయాలను రాష్ట్రానికి ఆదాయం, గుర్తింపు వచ్చేలా రూపొందించాలని పేర్కొన్నారు. ఎకో టూరిజానికి అవసరమైన ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేసేలా ప్రణాళికలు ఉండాలన్నారు. రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాలను సింగపూర్ తరహా విధానాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. సీఎం తన నివాసంలో పర్యాటకశాఖపై సమీక్ష నిర్వహించారు. సింగపూర్ వంటి దేశాలు తక్కువ ప్రదేశంలో వైవిధ్యమైన ప్రణాళికతో పెద్ద సంఖ్యలో పర్యాటకులను ఆకర్షిస్తూ ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నాయి. ఇదే - మిగతా3లో



## తెలంగాణ పర్యటనకు రాహుల్

- కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం
- ప్రధానంగా జిహెచ్ఎంసిలో అత్యధిక సీట్లు గెలిచి మేయర్ పిఠాన్ని మరోసారి కాంగ్రెస్ కైవసం చేసుకుంటుంది
- మహాత్మా గాంధీ కలలు కన్నా సమానత్వం కోసం సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్నాం

హైదరాబాద్

ఫిబ్రవరి రెండవ వారంలో జాతీయ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సూర్యపేట జిల్లాలో పర్యటించనున్నట్లు, ఈ సందర్భంగా భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్ తెలిపారు. గాంధీ భవన్ వద్ద మీడియాతో చిట్ చాట్ గా మాట్లాడిన మహేష్ కుమార్ గౌడ్.. పలు కీలక విషయాలను వెల్లడించారు. మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ప్రధానంగా జిహెచ్ఎంసిలో అత్యధిక సీట్లు గెలిచి మేయర్ - మిగతా3లో



## బడ్జెట్‌కు అంతా రెడీ!

- రేపు పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న మంత్రి నిర్మల సీతారామన్
- మధ్యతరగతిపై ధరలభారాన్ని తగ్గించి, వినిమయాన్ని పెంచేందుకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కసరత్తు
- వార్షికాదాయం 15 నుంచి 20 లక్షల రూపాయలు ఉన్నవారికి 25 శాతం ట్యాక్స్ విధించే యోచన
- ఈ పరిమితిని 10 లక్షల రూపాయల పెంచే సాధ్యాసాధ్యాలను లెక్కలమంత్రి అన్వేషణ
- సంవత్సరంలో అడుగుపెట్టిన తర్వాత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం



## చట్టానికి ఎవరూ అతీతులు కారు

- మహిళా ఐపీఎస్ దంపతుల కేసులో సుప్రీంకోర్టు వ్యాఖ్యలు..!
- ఇరుపక్షాలు కూర్చొని చర్చల ద్వారా వివాదాన్ని పరిష్కరించేందుకు ప్రయత్నించాలి
- ఇద్దరు కోర్టు సమయాన్ని వృథా చేసే బదులు ఇద్దరూ కూర్చొని వివాదానికి ముగింపు పలకాలని సూచన
- ఎవరైనా బాధితులుగా మారితే.. వారిని రక్షించేందుకు తాము ఉన్నాం

## అక్రమ విల్లాల కేసులో గుర్రం విజయలక్ష్మి

# శంషాబాద్ ఎయిర్ పోర్టులో అరెస్ట్





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జనవరి 30** గుర్రం విజయలక్ష్మి.. ఈ పేరు వినగానే టక్కున గుర్తుకు వచ్చే విషయం 2021 నుంచి మల్లంపేట సర్వే నెంబర్ 170/3, 170/4, 170/5 లో గ్రూప్ ఆఫ్ కన్స్ట్రక్షన్ కింద అనుమతి లేని అక్రమ విల్లాలు నిర్మించి 400 కోట్లకు పైగా ఆర్థిక నేరాలకు పాల్పడిన లేడీ డాన్ బాధితుల ఫిర్యాదు ఆధారంగా తేరుకున్న సంబంధిత అధికారులు విచారణ అనంతరం పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో దుండిగల్ పోలీసులు ఎఫ్ఐఆర్ 803/2024 ఆధారంగా సెక్షన్ 318(4), 318(2), 316(2), రెడ్ విత్ 2(5) బిఎన్ఎస్ యాక్ట్ ప్రకారం 29 సెప్టెంబర్ 2024 న కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. విచారణ అనంతరం ఆర్థిక నేరాలకు పాల్పడ్డట్లు గుర్తుంచి ఆరు నెలల క్రితం లుక్ ఔట్ నోటీసులు జారీ చేసి పాస్ పోర్ట్ ను సీజ్ చేశారు.

పోలీసుల కళ్లు కప్పి తప్పించుకు తిరుగుతున్న గుర్రం విజయలక్ష్మి ఈ నెల 29 అర్ధరాత్రి ఒంటి గంటకు విదేశాలకు పారిపోతుండగా శంషాబాద్ ఎయిర్ పోర్టు లో అరెస్ట్ చేసిన పోలీసులు విచారణ నిమిత్తం దుండిగల్ పోలీస్ స్టేషన్ కు తరలించి విచారణ జరుపుతున్నట్లు సమాచారం.

**పోలీస్ స్టేషన్ కు చేరుకున్న బాధితులు..**

గుర్రం విజయలక్ష్మి లక్ష్మీ శ్రీనివాస నిర్మాణం పేరుతో సర్వే నెంబర్ 170/3, 170/4, 170/5 లో గ్రూప్ ఆఫ్ కన్స్ట్రక్షన్ కింద సుమారు 325 అక్రమ విల్లాలు నిర్మించి 400 కోట్లకు పైగా ఆర్థిక నేరాలకు పాల్పడింది. బాధితుల ఫిర్యాదు ఆధారంగా స్థానిక అధికారులు విచారణ జరిపి నివేదికను హైడ్రా కు అక్టోబరు లో అధికారులు 11 విల్లాలు కూల్చివేశారు. అప్పటి నుంచి పోలీసుల నుంచి, బాధితుల నుంచి తప్పించుకు తిరుగుతున్న విజయలక్ష్మి బుధవారం అర్ధరాత్రి శంషాబాద్ విమానాశ్రయం నుంచి విదేశాలకు పారిపోయే ప్రయత్నం చేయగా అరెస్టు చేసిన పోలీసులు దుండిగల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సమాచారం అందుకున్న మల్లంపేట విల్లాల బాధితులు దుండిగల్ పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఆమెకు వ్యతిరేకంగా సంతకాలు సేకరించి నినాదాలు చేశారు.





# మహాకుంభమేళలో అగ్ని ప్రమాదం

**లక్నో :** ప్రయాగ్‌రాజ్ నుంచి బ్రేకింగ్ న్యూస్. మహాకుంభమేళా ప్రాంతంలోని సెక్టార్-22లో మంటలు చెలరేగాయి. అనేక టెంట్‌లు దగ్ధమవుతున్నాయి. అగ్నిమాపక దళం సంఘటనా స్థలానికి చేరుకుంది. మంటలను అదుపు చేసేందుకు యత్నాలు కొనసాగుతున్నాయి. మంటలు చెలరేగిన స్థలంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం జరిగినట్లు సమాచారం లేదు. సీనియర్ అధికారులు కూడా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే, అగ్ని ప్రమాదానికి కారణమేమిటి? అన్నది ఇంకా క్లియర్‌గా తెలియలేదు. జనవరి 19వ తేదీ కూడా గ్యాస్ సిలిండర్స్ పేలి కుంభమేళాలో అగ్ని ప్రమాదం జరిగింది.మౌని అమావాస్య సందర్భంగా బుధవారం తెల్లవారుజామున తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఇందులో 30 మంది మరణించినట్లు యూపీ ప్రభుత్వం ప్రకటించింది. పలువురు భక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. కుంభమేళాలో తొక్కిసలాటపై ప్రస్తుతం విచారణ జరుగుతుండగా.. యూపీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్య ఘాట్‌ల దగ్గర రద్దీ తగ్గించేందుకు ఐదు కీలక మార్పులు చేశారు సీఎం యోగి. కుంభమేళా జరుగుతున్న ప్రాంతాన్ని ఫిబ్రవరి 4 వరకు 'నో వెహికల్' జోన్‌గా ప్రకటించారు. భక్తులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఉండేందుకు రోడ్లను వన్ వేగా మార్చారు. వీవీఐపీ పాస్‌లను రద్దు చేశారు. స్పెషల్ పాస్‌లు ఉన్నప్పటికీ అనుమతించడంలేదు.. ప్రయాగ్‌రాజ్ చుట్టుపక్కల



జిల్లాల నుంచి వస్తున్న వాహనాలను సరిహద్దుల్లోనే నిలిపివేశారు. రోడ్డుపై విక్రయించుకునే చిరు వ్యాపారులను ఖాళీ ప్రదేశాల్లోకి తరలించి ట్రాఫిక్‌ను క్లియర్ చేయాలని సీఎం యోగి ఆదేశించారు. కుంభమేళాకు వచ్చే వారిని అడ్డుకోవద్దని కోరారు. పోలీసులు పెట్రోలింగ్‌ను పెంచాలని, కుంభమేళా నుంచి భక్తులు తిరిగి వెళ్లే మార్గాలలో అడ్డంకులు లేకుండా చూడాలని ఆదేశించారు. కుంభమేళాకు వచ్చిన భక్తులు వారణాసి, అయోధ్య, చిత్రకూట్, మిర్జాపూర్‌లను కూడా సందర్శిస్తుండటంతో ఆయా ప్రాంతాల్లోనూ నిఘా పెంచాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ఢిల్లీలో యమునానదే ఎన్నికల అంశం

**న్యూఢిల్లీ :** ఢిల్లీలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. గత రెండు పర్యాయాలు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ విజయం సాధించింది. ఇదే ఊపులో పంజాబ్ లోనూ గెలుపును సొంతం చేసుకుంది. ఐతే ఇప్పుడు ఆమ్ ఆద్మీ పార్టీ త్వరలో జరిగే ఎన్నికల్లో గెలిచి హ్యాట్రిక్ సాధించాలని భావిస్తున్నది. ఈ క్రమంలోనే ఎన్నికల ప్రచారంలో దూకుడు మొదలుపెట్టింది. సాధారణంగా ఎన్నికల ప్రచారంలో హుందాగా మాట్లాడతాడని పేరుపొందిన ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఈసారి ఎందుకో లైన్ తప్పినట్టు కనిపిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో తన పార్టీ చేసిన అభివృద్ధిని చెప్పుకోలేక.. పక్క రాష్ట్రమైన హర్యానాపై తీవ్రమైన విమర్శలు చేశారు.. హర్యానాలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సంచలన విజయం సాధించింది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాయబ్ సింగ్ కొనసాగుతున్నారు. అయితే హర్యానా నుంచి ఢిల్లీకి ప్రవహించే యమునా నదిలో హర్యానా ప్రభుత్వం ప్రమాదకరమైన కలుషితాలను కలుపుతోందని అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. దీంతో ఒకసారి గా రాజకీయంగా దుమారం చెలరేగింది. అరవింద్ ఆస్థాయిలో ఆరోపణలు చేయడంతో.. దానిని తిప్పి



కొట్టడానికి హర్యానా ముఖ్య మంత్రి నాయబ్ సింగ్ రంగంలోకి దిగారు. వెంటనే యమునా నదిలోకి దిగి నీటిని తాగి.. కేజ్రీవాల్ కు షాక్ ఇచ్చారు. " యమునా నదిలో విషపూరిత వ్యర్థాలను కలుపుతోందని మా ప్రభుత్వం మీద అరవింద్ కేజ్రీవాల్ ఆరోపణలు చేశారు. నేను ఇప్పుడు ఆ నీటిని తాగాను. ఆరోపణలు చేసిన వ్యక్తి తదుపరిగా ఏం మాట్లాడతారో నేను చూడాలని భావిస్తున్నానని" నాయబ్ సింగ్ వ్యాఖ్యానించారు.యమునా నదిలో హర్యానా ప్రభుత్వం విషపూరిత పదార్థాలు కలుపుతోందని కేజ్రీవాల్ ఆరోపించిన నేపథ్యంలో.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించారు. "అరవింద్ చేసిన ఆరోపణలు దేశానికే అవమానకరం.. హర్యానాలో ఉన్న ప్రజల బంధువులు ఢిల్లీలో నివసిస్తున్నారు. అలాంటిది సొంత ప్రజలు తాగే నీళ్లల్లో విషం ఎందుకు కలుపుతారు. యమునా నదిలో నీటిని న్యాయమూర్తులు, దౌత్యవేత్తలు, పేద ప్రజలు తాగుతున్నారు. ఆ నీటిని నేను కూడా తాగుతున్నాను. అలాంటిది హర్యానా ప్రభుత్వం యమునా నీటిలో విషాన్ని ఎందుకు కలుపుతుందని" ప్రధాని ప్రశ్నించారు. మరోవైపు యమునా నదిలో విష పదార్థాలు కలుపుతోందని హర్యానా ప్రభుత్వంపై అరవింద్ కేజ్రీవాల్ ఆరోపణలు చేసిన నేపథ్యంలో.. సోనే పాట్ ప్రాంతంలో బిజెపి నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు అరవింద్ కేజ్రీవాల్ పై కేసు నమోదు చేశారు. మరి ఇప్పటికైనా ఈ వివాదం ముగుస్తుందో? లేక ఇంకా కొనసాగుతుందో? వేచి చూడాల్సి ఉంది.

# బడ్జెట్‌కు అంతా రెడీ!

**న్యూఢిల్లీ :** ఫిబ్రవరి ఒకటోతేదీన కేంద్ర బడ్జెట్‌లో వేతన జీవులకు గుడ్‌న్యూస్ వస్తుందా? ఇప్పుడే ఢిల్లీ నుంచి మన గల్లీదాకా ఇదే ఇంట్రస్టింగ్ న్యూస్ ఇదే. మధ్యతరగతిపై ధరలభారాన్ని తగ్గించి, వినిమయాన్ని పెంచేందుకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కసరత్తు చేస్తున్నారు. ఏడాది మీ వేతన సంపాదన 10లక్షల వరకు ఉంటే మీరు ఇన్‌కమ్ ట్యాక్స్ పరిధిలోకి రాకపోవచ్చు. అదే సందర్భంలో వార్షికాదాయం 15 నుంచి 20 లక్షల రూపాయలు ఉన్నవారికి 25 శాతం ట్యాక్స్ విధించే యోచన కూడా చేస్తున్నారు. ఈ రెండు నిర్ణయాలను బడ్జెట్‌లో ప్రకటిస్తే, సర్కారీ ఖజానాపై 50వేల కోట్ల నుంచి నుంచి లక్ష కోట్ల రూపాయల భారం పడుతుందని లెక్కలు కూడా తీశారు. మొత్తానికి కొత్త ఇన్‌కమ్ ట్యాక్స్ విధానాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ప్రస్తుతారకైతే ఏడాదికి ఏడు లక్షల రూపాయల వరకు ఆదాయం ఉన్నవారు ట్యాక్స్ పరిధిలోకి రారు. ఈ పరిమితిని 10 లక్షల రూపాయల పెంచే సాధ్యాసాధ్యాలను లెక్కలమంత్రి అన్వేషిస్తున్నారు. దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్పించనున్నారు. బడ్జెట్ సమయంలో, ప్రజలు స్టాక్ మార్కెట్‌పై కూడా నిఘా ఉంచారు. మన కేంద్రబడ్జెట్.. ఎన్నో ఆశలు.. మరెన్నో అంచనాలు.. ఇంకెన్నో సంకేతాలతో బడ్జెట్ 2025 రాబోతోంది. ఏ రంగానికి ఎంత కేటాయిస్తారో ఇప్పటికే నిపుణులు ఓ అంచనాకొస్తున్నారు. ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం చాలా ముఖ్యమైన మార్పుల దిశగా పయనించవచ్చని తెలుస్తోంది. సంవత్సరంలో అడుగుపెట్టిన తర్వాత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఫిక్సైంది. రెండు విడతల్లో ఈ సమావేశాలు జరగనున్నాయి. మొదటి విడత సమావేశాలు జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు కొనసాగనున్నాయి. రెండో విడత సమావేశాలను దాదాపు నెల రోజుల విరామం తర్వాత మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహించనున్నారు.మొదటి విడత సమావేశాల తొలిరోజు జనవరి 31న లోక్‌సభ, రాజ్యసభ ఉమ్మడి సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగిస్తారు. ఇక ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 2025-26కు సంబంధించి కేంద్ర వార్షిక బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెడతారు. నిర్మల సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం వరుసగా ఇది 8వసారి. ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో ఎన్డీయే సర్కారు మూడోసారి అధికారంలోకి వచ్చాక ప్రవేశపెడుతున్న పూర్తి స్థాయి బడ్జెట్ ఇదే కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ బడ్జెట్‌పై కేంద్రం ఇప్పటికే




కసరత్తు పూర్తి చేసినట్లు తెలుస్తోంది.పార్లమెంట్ సెషన్ మధ్యలోనే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు, ఫలితాలు వెలువడనుండటంతో ఈ సమావేశాలపై మరింత ఆసక్తి నెలకొంది. ఫిబ్రవరి 5న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా, బడ్జెట్‌లో ఢిల్లీ కేంద్రంగా ఎలాంటి ప్రకటనలు చేయకూడదని.. ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇక ఈ ఏడాది కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో వాటికి పెద్దపీఠ వేసే అవకాశం ఉంది. ఈ ఏడాది చివరలో బీహార్ ఎన్నికలు జరగనున్నందున, రెండు మిత్రపక్షాలు జనతాదళ్, లోక్ జనశక్తి పార్టీ రెండూ రాష్ట్రానికి కీలకమైన ప్రకటనల కోసం ఆశిస్తున్నాయి. అలాగే.. బడ్జెట్ పై ఆశలు పెట్టుకున్న వేతన జీవులు, రైతులు, కార్మికులు.. కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెబుతుందని ఎదురుచూస్తున్నారు. ఇన్ కమ్ ట్యాక్స్ పరిమితి పరిధిని కూడా కేంద్ర ప్రభుత్వం పెంచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ముఖ్యంగా వ్యవసాయరంగానికి పెద్దపీట వేస్తారన్న చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా రైతుల నుంచి కొన్ని డిమాండ్‌లు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఎంఎస్‌పీపై కేంద్రం ఈదఫా బడ్జెట్‌లో తీపికబురు చెబుతుందన్న ఆశతో రైతాంగం ఉంది. ఈసారి కేంద్రబడ్జెట్ రైతుసంక్షేమంగా ఉండొచ్చని విశ్లేషణలు వస్తున్నాయి. ఈనేపథ్యంలో బడ్జెట్ పై ఎన్నో ఆశలు పెట్టుకుంది రైతాంగం. అన్నదాత ఆదాయాన్ని పెంచడంతో పాటు అనేక కీలకాంశాలు బడ్జెట్‌లో ఉండబోతున్నాయని తెలుస్తోంది. జనాభాలో 45 శాతం కంటే ఎక్కువ మంది వ్యవసాయ రంగంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అయితే ఇది ఉఆఖకి 15 శాతానికి పైగా మాత్రమే దోహదపడుతుంది. ఇందులో వ్యవసాయ వాటా పెంపునకు సంబంధించిన ప్రధాన ప్రకటనలు వెలువడే అవకాశం ఉంది. ఇటీవల, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా రైతుల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఇందులో రైతులు తమ డిమాండ్లను ముందుకు తెచ్చారు. ఆర్థిక సర్వే 2023-24 ప్రకారం.. స్థిరమైన ధరల ఆధారంగా భారత వ్యవసాయ రంగం గత ఐదేళ్లలో ఏటా సగటున 4.18 శాతం వృద్ధిని సాధించింది.మరోవైపు దేశంలో రైతులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఎస్ఎంపీ కనీస మద్దతు ధరకోసం పంజాబ్, హర్యానా సరహిద్దుల్లో వేలాదిమంది రైతులు నిత్యం నిరసనలు జరుపుతున్న పరిస్థితి. ప్రభుత్వం కనీస మద్దతు ధరకి చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని రైతులు కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నారు. బడ్జెట్ నేపథ్యంలో అందరి దృష్టి ఇప్పుడు ఓూఖపైనే ఉంది. అలాగే రానున్న బడ్జెట్‌పై రైతుల్లో కూడా ఆశలు ఉన్నాయి. తక్కువ వడ్డీకే రుణాలు అందజేయాలని రైతులు కోరుతున్నారు. అంతే కాకుండా పీఎం కిసాన్ సమ్మాన్ నిధిని రెట్టింపు చేసి పన్నులు తగ్గించాలని కోరుతున్నారు. మార్కెట్ సంస్కరణల ద్వారా రైతుల స్థితిగతులను మెరుగుపరచడంపై దృష్టి పెట్టాలని? కేంద్ర బడ్జెట్‌లో దేశంలోని రైతులు తమ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతున్నారు.రైతు డిమాండ్లపై కేంద్రం ఇప్పటికే దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది. కిసాన్ క్రెడిట్ కార్డ్ రుణ పరిమితికి సంబంధించికూడా గుడ్‌న్యూస్ కేంద్రం చెప్పనుందని టాక్. కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా అందించే రుణ పరిమితిని రూ.5లక్షలకు పెంచే అవకాశం ఉంది., రైతులకు ఆపన్న హస్తంగా ఉంటోంది కిసాన్ క్రెడిట్ కార్డ్ . ఈ కార్డు ద్వారా రైతులకు రుణాన్ని పలు దఫాలుగా ఇస్తారు. ప్రస్తుతం ఈ పరిమితి రూ.3 లక్షలుగా ఉంది. అయితే రాబోయే బడ్జెట్ లో ఈ లిమిట్ ను మరో 2 లక్షలు పెంచి మొత్తం 5 లక్షలుగా నిర్ణయించే ఆలోచనలు చేస్తున్నట్టు సమాచారం. ఇది రైతులకు చాలా ఉపయోగపడనుంది. మరీ ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు ఎంతో సహాయపడుతుంది. దీని ద్వారా గ్రామాల ఆర్థిక వ్యవస్థలోనూ అభివృద్ధి పెరుగుతుంది.వ్యవసాయరంగం అభివృద్ధికి ప్రభుత్వం గత ఏడాది కంటే 15 శాతం అధికంగా రూ.1.75 లక్షల కోట్లు కేటాయించవచ్చని అంచనా. దేశంలో వ్యవసాయోత్పత్తుల సరఫరాను పెంచడంతో పాటు ఎగుమతులపై ఎక్కువ ప్రాధాన్యతను బడ్జెట్ లో ఆలోచించవచ్చు. 2030 నాటికి కేంద్ర ప్రభుత్వం ఈ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులను 50 బిలియన్ డాలర్ల నుంచి 80 బిలియన్ డాలర్లకు పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.ఇక వేతనజీవులూ.. మీకోసమే ఈ వార్త. కేంద్ర బడ్జెట్ అనగానే, మనకేమీ ఉండదని రొటీన్‌గా అనుకోకండి. ఏమో గుర్రం ఎగరావచ్చు అనుకోండి. ఎందుకంటే, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, ధమాకా న్యూస్ రెడీ చేస్తున్నారు. బడ్జెట్‌కు ముందే హల్వా టేస్ట్.. మనం కూడా చూడొచ్చని ఢిల్లీ నుంచి కథనాలు గుప్పుమంటున్నాయి. వాస్తవానికి ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రవేశపెట్టే బడ్జెట్లలో మధ్యతరగతికి ఇన్‌కమ్‌ట్యాక్స్ విషయంలో పెద్దగా గుడ్‌న్యూస్‌లు ఉండవు. కానీ దేశంలో ప్రస్తుతం ధరలు పెరుగుతున్నాయి.

## ఒడిశా ప్రభుత్వం కీలక నిర్ణయం..
## ఫిబ్రవరి 4 వరకు కుంభమేళాకు బస్సులు రద్దు



**భువనేశ్వర్:** ఒడిశా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. మహా కుంభమేళా కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సు సర్వీసులను ఫిబ్రవరి 4 వరకు రద్దు చేసింది. అనివార్య పరిస్థితుల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఒక ఉత్తర్వులో పేర్కొంది. మహా కుంభమేళా, అయోధ్యకు వెళ్లే ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సు సర్వీసులను ఫిబ్రవరి 4 వరకు తక్షణమే రద్దు చేస్తున్నట్లు ఒడిశా ఆర్టీసీ తెలిపింది. తాజా అప్‌డేట్‌ను అధికారిక వెబ్‌సైట్, సోషల్ మీడియాలో సమాచారం ఇస్తామని పేర్కొంది. ఈ మేరకు గురువారం ఒక నోటీస్‌ను జారీ చేసింది. అయితే ఫిబ్రవరి 26 వరకు మహా కుంభమేళాకు ప్రత్యేక బస్సు సర్వీసులు నిర్వహించాలని గతంలో నిర్ణయించింది. కాగా, ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. అయితే మౌని అమావాస్య సందర్భంగా త్రివేణి సంగమం వద్ద తోపులాట జరిగింది. ఈ సంఘటనలో 30 మంది భక్తులు మరణించారు. 60 మందికిపైగా గాయపడ్డారు. పలువురి జాడ కనిపించడంలేదు. అలాగే అగ్నిప్రమాదాలు వంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఒడిశా ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆ రాష్ట్రం నుంచి భక్తుల రద్దీని తగ్గించేందుకు మహా కుంభమేళాకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సు సర్వీసులను తాత్కాలికంగా రద్దు చేసింది.

## ఢిల్లీలోని పంజాబ్ సీఎం ఇంట్లో
## సోదాల కోసం పోలీసులు వచ్చారు



ఢిల్లీలోని పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ సింగ్ నివాసంలో సోదాలు చేసేందుకు పోలీసులు వచ్చారంటూ ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. త్వరలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పంజాబ్ ముఖ్యమంత్రి నివాసంలో సోదాల కోసం పోలీసులు రావడం ఆమ్ ఆద్మీ పార్టీ విమర్శలకు దారితీసింది. ముఖ్యమంత్రి నివాసంలో సోదాలు చేసేందుకు పోలీసులు రావడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ చేస్తున్న తప్పులను, ఆ పార్టీ నేతలను మాత్రం పోలీసులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. బీజేపీ నేతలు పట్టపగలు డబ్బు, పాదరక్షలు వంటి వస్తువులు పంచుతూ ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తున్నా పోలీసులు వారిపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ప్రజలు ఎన్నుకున్న నాయకుడి ఇంటిపైకి మాత్రం సోదాల కోసం రావడం దారుణమని అన్నారు. అయితే, ఈ ఆరోపణలను ఎన్నికల సంఘం ఖండించింది. పంజాబ్ ముఖ్యమంత్రి నివాసంలో ఎలాంటి సోదాలు నిర్వహించలేదని స్పష్టం చేసింది. ఈ అంశంపై రిటర్నింగ్ అధికారి ఓపీ పాండే మాట్లాడుతూ, అక్కడ నగదు పంపిణీపై ఫిర్యాదు అందిందని తెలిపారు. దీంతో, తాము అక్కడకు వెళ్లి విచారణ చేసి వెనక్కి వచ్చామని తెలిపారు. సీవిజిల్ యాప్ ద్వారా తమకు ఫిర్యాదు అందిందని వెల్లడించారు.

## చట్టానికి ఎవరూ అతీతులు కారు



దేశంలో ఎవరూ చట్టానికి అతీతులు కారని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఓ కేసు విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. భార్య భర్తల మధ్య జరిగిన వివాదం కేసు విచారణ సమయంలో సుప్రీంకోర్టు ఇలా స్పందించింది. సదరు వ్యక్తి తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. సదరు మహిళ ఐపీఎస్ అధికారి కావడంతో తన క్లయింట్ కావడంతో ఎప్పుడూ ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని కోర్టుకు తెలిపారు. దాంతో జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్ బెంచ్ స్పందిస్తూ.. 'దేశంలో ఎవరూ చట్టానికి అతీతులు కారు' అని పేర్కొంది. ఇరుపక్షాలు కూర్చొని చర్చల ద్వారా వివాదాన్ని పరిష్కరించేందుకు ప్రయత్నించాలని సూచించింది. సదరు వ్యక్తి వ్యాపారవేత్త అని.. సదరు వ్యక్తి వ్యాపారవేత్త అని, ఆమె ఐపీఎస్ అధికారిని అని పేర్కొన్న కోర్టు.. ఇద్దరు కోర్టు సమయాన్ని వృథా చేసే బదులు ఇద్దరూ కూర్చొని వివాదానికి ముగింపు పలకాలని సూచించింది. ఎవరైనా బాధితులుగా మారితే.. వారిని రక్షించేందుకు తాము ఉన్నామని తెలిపింది. సదరు వ్యాపారవేత్త తరఫున న్యాయవాది మాట్లాడుతూ తన క్లయింట్‌తో పాటు తండ్రిపై ఐపీఎల్ మహిళా అధికారి కేసు దాఖలు చేసిందని.. దాంతో ఇద్దరూ జైలు పాలయ్యారని తెలిపారు. జూన్, 2022లో అలహాబాద్ హైకోర్టు ఉత్తర్వుల్లో ఆ వ్యక్తి తల్లిదండ్రులపై నమోదైన క్రిమినల్ కేసును త్వరగా ముగించాలని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలకు వ్యతిరేకంగా ఐపీఎస్ అధికారి సుప్రీంకోర్టులో అప్పీల్ చేశారు. విచారణ సందర్భంగా ఐపీఎస్ అధికారి పోలీస్ సర్వీస్‌లో చేరిన సమయంలో తనపై ఎలాంటి కేసు నమోదు కాలేదని తప్పుడు సమాచారం అందించారని.. ఆ సమయంలో మహిళా అధికారిపై రెండు కేసులు నమోదైనట్లుగా డిఫెన్స్ న్యాయవాది ఆరోపించారు. దీనిపై ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేస్తూ.. 'మీ ప్రాణాలను కాపాడుకోవడం కోసం కంటే మహిళా అధికారి తన ఉద్యోగాన్ని ఎలా కోల్పోతారనే దానిపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నట్లుగా కనిపిస్తోంది. కానీ, మహిళా అధికారి జీవితాన్ని నాశనం చేసే క్రమంలో మీ సొంత జీవితం కూడా నాశనం అవుతుంది' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. మహిళా అధికారి ఏదైనా తప్పు చేసి ఉంటే హోం మంత్రిత్వశాఖ చర్యలు తీసుకుంటుందని ధర్మాసనం పేర్కొంది. కేసు విచారణను రెండువారాలకు వాయిదా వేసింది.

## డొనాల్డ్ ట్రంప్ కాల్స్

**న్యూఢిల్లీ :** అగ్రరాజ్యాం అమెరికా అధ్యక్షుడిగా జనవరి 20న ప్రమాణం చేసిన డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని నరేంద్రమోదీ జనవరి 27న ఫోన్‌లో మాట్లాడారు. ఈ విషయాన్ని మోదీ స్వయంగా ఎక్స్‌లో షేర్ చేసుకున్నారు. ఇప్పుడు వైట్‌హౌస్ కూడా కీలక ప్రకటన చేసింది.అగ్రరాజ్యం అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఘన విజయం సాధించిన రిపబ్లిక్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్.. 47వ అధ్యక్షుడిగా జనవరి 20న ప్రమాణం చేశారు. ఆయన బాధ్యతలు చేపట్టిన వెంటనే కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జన్మతః పౌరసత్వం రద్దు చేశారు. అక్రమంగా అమెరికాలో ఉంటున్నవారిని స్వదేశాలకు పంపిస్తున్నారు. ఇక అనేక నిర్ణయాలతో దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఐరన్ డోమ్ నిర్మాణానికి కూడా ప్రతిపాదన చేశారు. ఈ క్రమంలో వారం తర్వాత అమెరికా కొత్త అధ్యక్షుడికి భారత ప్రధాని నరేంద్రమోదీఫోన్ చేశారు. కీలక అంశాలపై చర్చలు జరిపారు. ట్రంప్ 2.0 అడ్మినిస్ట్రేషన్‌లో అమెరికా?భారత్ సంబంధాలు మరింత బలపడతాయని మోదీ ఆకాంక్షించారు. రెండోసారి యూఎస్ అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ శ్రేయస్సు, శాంతితోపాటు భద్రత కోసం కృషి చేస్తామని చెప్పారు.

## కంటోన్మెంట్ బోర్డు

# సమస్యలు పలు అభివృద్ధి పనులపై సమావేశం






పాల్గొన్న మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సైనిక అధికారులు

**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 30:** మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో గల కంటోన్మెంట్ ఏరియాలో మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మిలిటరీ రోడ్డు డివైడర్ సంబంధిత సమస్యలు కంటోన్మెంట్ బోర్డు సమస్యలు మరియు అభివృద్ధి పనులపై కంటోన్మెంట్ బోర్డు అధ్యక్షుడు బ్రిగేడియర్ ఎన్ వి నంజుందేశ్వర తో బొల్లారం లోని కార్యాలయం లో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో కంటోన్మెంట్ సర్వీస్ ఛార్జీల విషయం పైన మౌలిక సదుపాయాల మీద అదేవిధంగా రోడ్డు విస్తరణ పనుల గురించి డిఫెన్స్ లాండ్స్ బదిలీ ప్రక్రియ లో రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరైన 300 కోట్లకు సంబంధించి వాటి పనుల గురించి, అదే విధంగా కొన్ని టెంపుల్స్ లో ఎంట్రీ ఇవ్వకపోవడం పైన ఆ గుడి కి సంబంధించిన విషయాలు పూర్తి స్థాయిలో చర్చించారు అలాగే ఎలివేటెడ్ కారిడార్ లో బాగంగా మెట్రో పొడిగింపు (జూబ్లీ బస్టాండ్ నుండి శామీర్ పేట్ వరకు) (సికింద్రాబాద్ ప్యారడైజ్ నుండి మేడ్చల్ వరకు) జరిగే పనుల పై కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ సీఈఓ మధుకర్ నాయక్, కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షురాలు నర్మదా మల్లికార్జున తదితర నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వనికి రుణపడి ఉంటాం





- కాంగ్రెస్ నాయకులకు పాలాభిషేకం
- దళిత బంధు సాధన సమితి హుజురాబాద్ కమిటీ ఇంచార్జి కోలుగూరి సురేష్, నరేష్
- ఎలాంటి షరతులు లేకుండా రెండో విడత పథకం ద్వారా ఎంపికైన ప్రతి లబ్ధిదారుడికి నిధులను మంజూరు చేయాలి

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి జనవరి 30** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే నిన్న రెండో విడత దళిత బంధు పథకం ద్వారా ఎంపికైె వారి వారి ఎకౌంట్లో ఉన్నటువంటి డబ్బులను తక్షణమే ఫ్రీజింగ్ ఎత్తివేయాలని జారీ చేసిన ఉత్తర్వులను దళిత బంధు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి కోలుగూరి సురేష్ ప్రకటనను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సర కాలంగా ఎన్నో శాంతియుత మార్గాల ద్వారా దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో హుజురాబాద్ లో రెండో విడత దళిత బంధు నిధులు ఏదైతే లబ్ధిదారుల ఖాతాల్లో ఉన్నాయో ఫ్రీజింగ్ ఎత్తివేసి నట్లు ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ రాష్ట్ర మంత్రివర్గానికి అలాగే ప్రభుత్వానికి దళిత బంధు లబ్ధిదారులకు మధ్య వ్యవహరించిన హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు రాష్ట్ర మంత్రి మండలికి అలాగే ఉద్యమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. దయచేసి ఏదైతే దళిత బందు నిధులు మంజూరు చేయాలనీ ఉత్తర్వులు జారీ చేశారో అదే విధంగా ఖాతాలో ఎలాంటి చరితలు లేకుండా తక్షణమే నిధులు విడుదల చేయాలని కోరారు ఎన్నికల కోడ్ తో సంబంధం లేకుండా చివరి దళిత బంధు లబ్ధిదారుడికి న్యాయం జరిగే వరకూ పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే తీసుకోవాలని కోలుగూరి సురేష్ అన్నారు.ఉద్యమం ఆపేది లేదని ఖచ్చితంగా లబ్ధిదారులకు మంజూరైన డబ్బులను జిల్లా కలెక్టర్ వారికీ పూర్తిగా అందించేలా న్యాయం జరిగే విధంగా చూడాలని తెలిపారు ఇప్పుడు గ్రౌండింగ్ చేసి తక్షణమే ప్రారంభించి ప్రతి చివరి లబ్ధిదారునికి మంజూరు చేసే వరకు సాధన సమితి బాధ్యత తీసుకుంటుందని తెలిపారు దళితుల జీవితాల్లో వెలుగు నింపిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వనికి సాధన సమితి తో పాటు నియోజకవర్గం లో ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కి అండగా ఉంటామని అతి త్వరలో దళిత బందు విజయోత్సవ సభ ఏర్పాటు చేసుకొని నాయకులను సన్మానించుకుంటామని తెలిపారు దళిత బందు సాధన సమితికి మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో దళితబందు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కొగిలా మహేష్ దర్శనాలు శ్రీనివాస్, హుజురాబాద్ దళిత బంధు సాధన సమితి నాయకులు కోలుగూరి నరేష్ ఆకాష్ బిక్షపతి ఉదయ్ రమేష్ రీటా సరిత అరుణ సౌజన్య విజయ్ శ్రీకాంత్ రాజేష్ సందీప్ ప్రశాంత్ జ్యోతి మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు

## కొనసాగుతున్న ఎద్దుల బల ప్రదర్శన పోటీలు'

రెండో రోజు బండ లాగుడు పోటీలను ప్రారంభించిన రావుల



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండలం ప్రతినిధి జనవరి 30** మూడు రోజుల పాటు సాగే పెబ్బేరు చౌడేశ్వరి జాతర ఉత్సవాల్లో భాగంగా రైతు సంఘం ఆధ్వర్యంలో అంతర్ రాష్ట్ర అఖిల భారత ఒంగోలు జాతి పశు బల ప్రదర్శన బండ లాగుడు పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. రెండో రోజు మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని చౌడేశ్వరి తల్లిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెబ్బేరు మార్కెట్ యార్డు లో ప్రతి సంవత్సరం లాగే బండ లాగుడు పోటీలు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులకు ప్రజలకు పశు సంపద ఎంతో ముఖ్యమైనదని మేలు జాతి ఆవులను ఇక్కడ ప్రదర్శించడం హర్షనీయమని అన్నారు. ఈ బల ప్రదర్శన తిలకించడానికి భారీగా జనం తరలి రావడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక ఎస్సై హరిప్రసాద్ రెడ్డి గట్టి బందోబస్తు నిర్వహించారు.

## స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ పాత్ర మరువలేనిది-మార్కెట్ చైర్మన్ ప్రమోదీని రెడ్డి



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండలం ప్రతినిధి జనవరి 30:** గాంధీజీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని, స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ పాత్ర మరువలేనిదని పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పెబ్బేరు పట్టణ కేంద్రంలోని మున్సిపాలిటీ ఎదురుగా ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మార్కెట్ చైర్మన్ ప్రమోదీని రెడ్డి మాట్లాడుతూ... అహింసా మార్గంలో భారత దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన మహనీయులు గాంధీజీ అని ప్రతి ఒక్కరూ ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి,వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,గంధం రాజశేఖర్, యుగంధర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, రైతు కిసాన్ సెల్ జగదీశ్వర్ రెడ్డి,వెంకట, సత్యనారాయణ, బూరమోని రాములు యాదవ్ షకిల్, మార్కెట్ డైరెక్టర్ మోతే రాములు,రామన్ గౌడ్,మాజీ డైరెక్టర్ రాములు, సర్వేష్, కురుమూర్తి,వెంకటన్న గౌడ్, వినయ్, సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొడుకు పై తండ్రి గొడ్డలితో దాడి



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి జనవరి 30:** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని గణేష్ నగర్ కు చెందిన పరకాల మల్లయ్య అనే వ్యక్తి తన చిన్న కొడుకు పరకాల లోకేష్ డబ్బులు ఇవ్వాలని బెదిరించడంతో పాటు చంపుతానని అనడంతో తండ్రి గురువారం తెల్లవారు జామున గొడ్డలితో దాడి చేశాడు. దాడిలో లోకేష్ కు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. బాధితుని తల్లి బుచ్చమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డ్రోన్ సహాయంతో బ్లడ్ శాంపిల్స్ తరలింపు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల ప్రతినిధి జనవరి 30:** అడ్డ గూడూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ లక్షణాలు వున్నా వ్యక్తుల నుండి శాంపిల్స్ తీసి డ్రోన్ ద్వారా రామన్నపేట ఏరియా ఆసుపత్రికి పంపి అక్కడినుండి బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించడం జరిగింది.ఈ సందర్భంగా అడ్డగూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ భరత్ రాథోడ్ మాట్లాడుతూ ఈ డ్రోన్ సేవల ద్వారా ప్రతి ఒక్క మారుమూల గ్రామాలకు వెళ్లి అక్కడున్నటువంటి టీ బి లక్షణాలు కలిగిన వారి నుంచి శాంపిల్స్ తీసి త్వరగా ఆస్పత్రులకు పంపించడం వల్ల వారికి టీబీ ఉన్నట్లయితే వారికి మెరుగైన వైద్యంతో పాటు తక్కువ సమయంలో వారికి మందులు అందించడం ఈ డ్రోన్ చాలా ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ శారద సూపర్ వైజర్ సరోజినమ్మ ఎయిమ్స్ సిబ్బంది విద్యాసాగర్ నందకిశోర్ డ్రోన్ పైలెట్స్ ఆశా లు స్వరూప సునీత కవిత మగ్దలీల తదితరులు పాల్గొన్నారు

## మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులు అర్పించిన భారాస నాయకులు



**షణ్ముఖ వెలుగు మాదాపూర్ డివిజన్ జనవరి 30:** మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన భారాస నాయకులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తూ వాటిలో కనీస హామీలను నెరవేర్చనందున నిరసన తెలుపుతూ 420 హామీలు అమలు జరిగేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కళ్ళు తెరిపించాలని కోరుతూ గాంధీ చిత్ర పటానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సయ్యాద్ బాబు మియా, గౌస్, ఠాకూర్ అరవింద్ సింగ్, నెక్కంటి నరసింహ, నారాయణ రెడ్డి, రాజు, రమేష్ రెడ్డి, కిషన్, బాల గోపాల్,నరసింహ, ఆకుల వసంత్ , సాయి, శ్రీకాంత్ మరియు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జాతి పితా మహాత్మా గాంధీ గారి వర్ధంతి,





**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి జనవరి 30:** ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ఆ మహనీయునికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహాత్మా గాంధీ స్వాతంత్ర్యోద్యమంలో అహింస, సత్యం, సమానత్వ మార్గాలను పాటించి దేశానికి స్వాతంత్ర్యం రావడానికి కీలక భూమిక పోషించారు. అహింసా, సత్యం, సహనమే సమాజాన్ని ముందుకు తీసుకెళ్లగలవని ఆయన నిరూపించారు.నేటి సమాజంలో ప్రతీ ఒక్కరూ ఆయన జీవితాన్ని అధ్యయనం చేసి వారి స్ఫూర్తితో ఆ మహనీయుడు చెప్పిన మార్గాలలో నడువాలి అని అహింసా సిద్ధాంతం, సేవా భావం అందరూ ఆచరించాలని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబటిపల్లి పరిధిలో గల ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన కేంద్ర పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ బృందం




**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ మండల ప్రతినిధి జనవరి 30:** అంబటి పల్లి పరిధిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను డాక్టర్ రాజ్ కుమార్ శ్రావణ్ కుమార్ లు సందర్శించారు. ఈ సందర్భంలో గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు వివిధ రకాల జబ్బులకు అందిస్తున్న సేవలను కల్పిస్తున్న వసతులను పంపిణీ చేస్తున్న మందుల వివరాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ కళ్యాణి ఎం ఎల్ హెచ్ పి రఘురామన్ ఏఎన్ఎం ఆశా లను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు ఆరోగ్య ఉప కేంద్రంలో వారు రీసెర్చ్ చేసిన వివరాలను కేంద్రానికి తెలియపరుస్తామని వివరించారు. వారి వెంట చిరంజీవి డిపిఓ మధుబాబు డిడిఎం భాశ్యా నాయక్ ఎపిడమాలజిస్ట్ తో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది మాసుక్ అలీ సూపర్వైజర్ సోనా జీ సత్యనారాయణ హెల్త్ అసిస్టెంట్ స్వప్న మరియా స్టాఫ్ నర్సులు, చంద్రమోహన్ ల్యాబ్ టెక్నీషియన్ సుజాత స్వరూప రాణి బ్యూలా శ్రీలత ఏఎన్ఎంలు లక్ష్మి ఫార్మాసిస్ట్ సౌమ్య డాటా ఎంట్రీ ఆపరేటర్ స్వప్న సమ్మక్క ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## యువ శక్తే భారత్ కు నాంది - విప్ బీర్ల ఐలయ్య




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 30:** యువ శక్తే భారత్ కు నాంది అని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన జాబ్ మేళా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని దేశాల్లో కెల్లా ఎక్కువ మంది యువత భారత దేశంలో ఉన్నారని చెప్పారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఒక ఏడాదిలోనే 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కిందని అన్నారు. మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 15 కంపెనీల ప్రతినిధులు జాబ్ మేళా ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. ప్రభుత్వం నుండి అన్ని సహాయ సహకారాలు అందిస్తామన్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు.

## సింగిరెడ్డి పద్మా రెడ్డిని ఘనంగా సన్మానించిన డివిజన్ మహిళలు

- డివిజన్ ను ఆదర్శవంతంగా అభివృద్ధి చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు





**షణ్ముఖ వెలుగు ,సిటీ ప్రతినిధి జనవరి 30:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5 వ డివిజన్ కార్పొరేటర్ గా సింగిరెడ్డి పద్మా రెడ్డి 5 సంవత్సరాల పదవి కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా డివిజన్ మహిళా అధ్యక్షురాలు పూర్ణిమ ఆధ్వర్యంలో సింగిరెడ్డి పద్మా రెడ్డిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం, డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం కృషి చేసి 5 వ డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవలు చేయాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళలు రేణుక, నీతు, లక్ష్మి గీత, రాధిక, సుశీల లత, శైలజ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ పీజీ కాలేజీలో రక్తదాన శిబిరం



**షణ్ముఖ వెలుగు సికింద్రాబాద్ సర్కిల్ ప్రతినిధి జనవరి 30:** సికింద్రాబాద్ యూనివర్సిటీ పీజీ కాలేజీలో ప్రిన్సిపాల్ గంగాధరి నేతృత్వంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇందులో కళాశాల బృందం విద్యార్థులు రక్తపరీక్షలు చేయించుకోగా సుమారు 40 మంది రక్తదానం చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని అన్నారు .ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ మృదుల లక్కరాజు ఎన్ఎస్ఎస్ ఆఫీసర్స్ మరియు కళాశాల ప్రొఫెసర్స్ కె, రాజేందర్ ఏ,సంధ్య మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి జనవరి 30:** శ్రీరంగాపురం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణను ప్రగతి పథంలో నడిపించారని,అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో పథకాలకు శ్రీకారం చుట్టిందని,తెలంగాణ రాష్ట్ర ముఖ చిత్రాన్ని తెలంగాణ ప్రజల బతుకులను సమూలంగా మార్చి దేశంలోనే తెలంగాణను ప్రగతి పథంలో నడిపించిన పార్టీ తమ బిఆర్ఎస్ అని,కానీ నేడు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలతో కాలం వెల్లదీస్తుందని,హామీలపై రకరకాల సాకులతో కాలం గడుపుతుందని వారు ఆరోపించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు,మాజీ మండల రైతు బంధు సమితి అధ్యక్షులు గౌడ్ నాయక్, తాటి పాముల మాజీ సర్పంచ్ సత్యనారాయణ యాదవ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ సుదర్శన్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జలీల్,సోషల్ మీడియా కన్వీనర్ పర్వతాలు,ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు మరియు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీకి బిఆర్ఎస్ వినతి



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 30:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఆ పార్టీ నాయకులు గురువారం గాంధీ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ మోసపూరిత 420 హామీలు ప్రకటించి కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కి నేటికి 420 రోజులు గడుస్తున్నందున ఇచ్చిన హామీలను మరిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్ మంత్రులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మోసపూరిత వాగ్దానాలు తో గద్దెనెక్కిన వారికి వెంటనే హామీలు అమలు చేసే విధంగా మంచి బుద్ధిని ప్రసాదించాలని వినతి పత్రంలో గాంధీని వేడుకున్నారు. ఇచ్చిన హామీల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నే లబ్ధిదారులగా గుర్తించాలని కొందరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు అతి ఉత్సాహం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. లబ్ధిదారుల లో నూటికి నూరు శాతం నిరుపేదలను గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్ గౌడ్ సీనియర్ నాయకులు కొలుపుల హరినాథ్ మాజీ ఎంపీటీసీ బింగి రవి ఏఎంసి మాజీ డైరెక్టర్లు పత్తి వెంకటేష్ పాసికంటి శ్రీనివాస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి సరాబ్ సంతోష్ యువజన విభాగం నాయకుడు బీజని మధుకుమార్ మాజీ సర్పంచ్ గిరిరాజు వెంకటయ్య రైతు విభాగం అధ్యక్షులు జూకంటి ఉప్పలయ్య కటకం మల్లేష్ బెదరకోట దుర్గేష్ బింగి సత్యనారాయణ మోతే తిరుపతి మైనార్టీ నాయకుడు ఎండి ఫయాజ్ కంసాని వెంకటేష్ సముద్రాల శ్రీధర్ గంగాధరి

## నా రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే ఆరోపణలు -జెన్న రాజు

- బడుగు వర్గాల యువకుడు రాజకీయాల్లో ఉండకూడదా
- నిరాధారమైన ఆరోపణలు చేసిన వారిపై న్యాయ పరమైన చర్యలు ఉంటాయి
- కాంగ్రెస్ పార్టీ బోడుప్పల్ కార్పొరేషన్ 13 వ డివిజన్ ఇంచార్జి జెన్న రాజు




**షణ్ముఖ వెలుగు, సిటీ ప్రతినిధి జనవరి 30:** నిరుపేద కుటుంబంలో పుట్టి రెక్కలు ముక్కలు చేసుకోని కుటుంబ సభ్యుల మద్దతుతో రాజకీయాల్లోకి వచ్చి ఆటు రాజకీయాల్లో ఇటు వ్యాపారంలో ఎదుగుతున్న తనపై కొందరు వ్యక్తులు నిరాధారమైన ఆరోపణలు చేస్తూ తనతో పాటు, తన కుటుంబ సభ్యులను మానసిక క్షోభకు గురి చేస్తూ తనను ఇబ్బందుల పాలు చేస్తున్నారు అని కాంగ్రెస్ పార్టీ బోడుప్పల్ కార్పొరేషన్ 13 వ డివిజన్ ఇంచార్జి జెన్న రాజు అన్నారు. గురువారం రోజు దేవేందర్ నగర్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కాలనీ వాసులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి విలేఖరులతో మాట్లాడుతూ బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ లోని రిక్షా పుల్లర్ కాలనీలో తన తండ్రి రిక్షా కార్మికుడిగా నా తల్లి పలు ఇండ్లలో పని చేసి మమ్మల్ని ఈ స్థాయికి తీసుకు వచ్చారని నా చదువు పూర్తి కాగానే ప్రయివేటు ఉద్యోగం చేసుకుంటూ కుటుంబ సభ్యుల సహకారంతో చిన్నపాటి వ్యాపారం మొదలు పెట్టి ప్రజా సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. అయితే 2020 సంవత్సరంలో వచ్చిన కార్పొరేషన్ ఎన్నికలలో తనను పోటీ చేయకుండా అడ్డుకున్నారని అయిన పార్టీ సూచించిన అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసి గెలిపించానని అన్నారు. అప్పటి నుండే తన రాజకీయ ఎదుగుదలను అడ్డుకోవడానికి తనపై తప్పుడు కేసులు పెట్టించి తనను ఇబ్బందుల పాలు చేశారని వాపోయాడు. నేను ఉన్నా లేకున్నా మా కాలనీలో జరిగే ప్రతి అంశాన్ని తనకు ఆపాదిస్తూ తనపై లేని పోని ఆరోపణలు చేస్తూ తనను తన కుటుంబాన్ని అప్రతిష్ట కు గురి చేస్తున్నారని అన్నారు. తనపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. కొంతమంది బోడుప్పల్ పెద్ద మనుషులు నోరు తెరిస్తే తీసుకొచ్చి నోళ్ళు అని మా ఇండ్ల దగ్గరికి వచ్చి దాడులు చేస్తున్నారని బూతులు తిడుతున్నారని అంటే బ్రతికి వచ్చిన వాళ్ళు రాజకీయం చేయ్యవద్దా నా యువ సేన మిత్రులను తప్పుడు కేసులు పెట్టి ఇబ్బంది చేస్తున్నారు. కొంత మంది పత్రికా మిత్రులు నాపై తప్పుడు రాతలు రాస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో నా భవిష్యత్తు లేకుండా చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఇక్కడ గొడవ జరిగినా కొంత మంది నా పేరుతో మీడియా ముందల నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఇక్కడ గొడవలు జరగడానికి కారణం బోడుప్పల్ కొంతమంది పెద్ద మనుషులు సృష్టిస్తున్నారు. అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు దేవేందర్ నగర్ కాలనీ అధ్యక్షులు దుప్పల్లి భగవంతు, మాల్ద కృష్ణ, జోగు సుధాకర్, మొగిలిపాక శంకర్, కాటం స్వామి, బైరు మధు, కర్ర బీరప్ప, స్థానిక శశి కుమార్, మురళి గౌడ్, ఏనుగు శ్రీశైలం, జన్న ధర్మయ్య, నకిర్త సోమేశ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పర్మిషన్ లేని మటన్ షాపు లు - అక్రమంగా మటన్ విక్రయాలు

పట్టించుకోని అధికారులు





**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి జనవరి 30 :**కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో దాదాపుగా 20 నుంచి 25 మటన్ షాపులు మటన్ విక్రయాలు నిర్వహిస్తున్నారు. ఇందులో ఒక ఐదు షాపులకు మినహా మిగతా వారందరికీ ఎలాంటి పర్మిషన్ లేకుండానే మటన్ విక్రయాలు నిర్వహిస్తున్నట్లు విశ్వాసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ధనార్జనే ధ్యేయంగా అనారోగ్యంగా ఉన్న మేకలను కొనుగోలు చేసి మటన్ షాపులో విక్రయాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది షాపు యజమానులు మేకలు గొర్రెలను కోసే ముందు జమ్మికుంట పశు వైద్య అధికారికి అప్లికేషన్ పెట్టుకోవాల్సి ఉండగా వెటర్నటీ డాక్టరు సదరు మేకలను పరీక్షించి ఆరోగ్యంగా ఉన్నాయని ధ్రువీకరిస్తేనే వాటిని మటన్ గా మార్చి విక్రయాలు నిర్వహించాల్సి ఉంటుంది కానీ అందుకు భిన్నంగా ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేని మటన్ విక్రయదారులు మాత్రం వెటర్నరీ డాక్టర్ ను సంప్రదించకుండా జబ్బు పడ్డ మేకలను గొర్రెలను కోస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ప్రజలు వాపోతున్నారు దీనికి సంబంధించి మటన్ షాపులపై వెటర్నరీ డాక్టర్ ను వివరణ కోరగా వెటర్నరీ పశు వైద్యాధికారి మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో మాంసం విక్రయదారులు ఎలాంటి మేకలను కోస్తున్నారో మాకు ఇన్ఫర్మేషన్ ఇవ్వకుండా మేకలకు గొర్రెలకు పంచనామా నిర్వహించకుండా ఎటువంటి ధ్రువీకరణ సర్టిఫికెట్ తీసుకోకుండా మాంసం విక్రయిస్తున్నారని ప్రజలు గమనించి అలాంటి మాంసం తింటే లేని పోని వ్యాధులకు గురి అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని అట్టి మాంసాన్ని ఎక్కువ ఉడుకకుండా తినడం వలన వ్యాధులు ప్రబలించే అవకాశాలు ఉన్నందున ప్రజలు అట్టి మాంసాన్ని ఎక్కువసేపు ఉడికించి తినడం వలన మేలు జరుగుతుందని పశు వైద్య అధికారి డాక్టర్ అన్నారు.

## కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ లో మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం





**షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండల ప్రతినిధి జనవరి 30:** కమలా పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి జాతిపిత ను నమస్కరించుకోవడం జరిగింది. శాంతి అహింసా సత్యాగ్రహం అనే ఆయుధాలతో స్వతంత్ర సంగ్రామాన్ని ముందుకు నడిపించిన భారత జాతి పితామహుడు ఆహింసా మూర్తి మహాత్మా గాంధీ సేవలు తరతరాలకు ఆదర్శనీయమని కొనియాడారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జనగాని శివ కృష్ణ గట్టు శ్రీధర్ మిల్కూరి శ్రీనివాస్ కిన్నెర కృష్ణమూర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దూడ శ్రీకాంత్ మాజీ ఎంపీపీ మాట్ల రమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లం రాజిరెడ్డి పుల్లూరు శ్రీనివాసరావు డాక్టర్ మౌటం కుమారస్వామి కంభంపాటి ప్రసాద్ ఆన్ కార్ అశోక్ మస్న చంద్రశేఖర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు శనిగరపు రమేష్ కమలా పూర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాట్లా రమేష్ పుల్ల సునీల్ మాట్ల రాజేష్ ఒస్కుల వెంకటేష్ వ్యవసాయ మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# స్వరాష్ట్ర రూప కల్పనలో గద్దర్ ది ముఖ్య పాత్ర

- గద్దర్ పై బండి సంజయ్ మాటలు అర్థ రహితం
- కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అకినపల్లి శ్రీకాంత్

**షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండల ప్రతినిధి జనవరి 30:** ప్రజా యుద్ధ నౌక గద్దర్ ను అవమానించేలా కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అనుచిత వాఖ్యలు చేయడం సరైనది కాదని కమలా పూర్ యువజన కాంగ్రెస్ నాయకులు అక్కినపెల్లి శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ సాహిత్య రూపకల్పం ద్వారా తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా ప్రజలను చైతన్య పరుస్తూ పోరాడిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ పై అర్థరహితంగా బండి సంజయ్ మాట్లాడడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. బీజేపి నేతలను హత్య చేయించిన గద్దర్ కు అవార్డు ఇవ్వాలా అంటూ నిరాధార ఆరోపణలు చేస్తూ మీడియా సాక్షి గా మాట్లాడిన సంజయ్ కేంద్ర మంత్రి గా ఉంటూ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. గద్దర్ బీజేపీ వాళ్లని ఎవరినైతే చంపినారో వాళ్ళ పేర్లు కూడా చెప్పాలని బిజెపి చరిత్ర దేశ ప్రజలకు స్పష్టంగా తెలుసన్నారు. గాంధీని చంపిన గాడ్సే ది బిజెపి ఆర్ఎస్ఎస్ కాదా అని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. బీజేపి ది హత్యా రాజకీయల చరిత్ర అని ఆయన ఎద్దేవా చేశారు. దేశంలో హిందుత్వం పేరుతో అనగారిన వర్గాల ప్రజలను గుజరాత్ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలలో మారణహెూమం చేసిన బీజేపీ ఈ దేశానికి ప్రమాదమని ఆయన అన్నారు. దేశం లో జరిగిన ఏ పోరాటంలో బీజేపీ పాత్ర లేకున్నా చరిత్రను వక్రీకరించడం లో బిజెపి నీచ రాజకీయాలు చేస్తుందని అన్నారు. బండి సంజయ్ బహిరంగంగా తన మాటలను వెనక్కి తీసుకోవాలని , లేని పక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెప్పుతారని ఆయన అన్నారు.



## కొంపల్లి మున్సిపాలిటీలో సుడిగాలి

# పర్యటన చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే ఇప్పటి సమస్యలకు నిదర్శనం కూన శ్రీశైలం గౌడ్






**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జనవరి 30:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ దూల పల్లి రోడ్డు వయా నూజివీడు సీడ్స్ నుండి ఒక కిలోమీటర్ మేర కొంపల్లి శివాలయం వరకు నడుచుకుంటూ వెళ్లి బా్రా విల్లాస్, ఆదిత్య రాయల్ పార్క్, అపర్ణ పామ్ గ్రూప్స్, సిల్వర్ లీఫ్ విల్లాస్, గ్రీన్ కౌంటి, అపర్ణ పేస్-3 లో సుడిగాలి పర్యటన చేసారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ దాదాపు మూడు సంవత్సరాల నుండి ఆగిపోయిన దుల్లపల్లి వయా నూజివీడు సీడ్స్ నుండి కొంపల్లి శివాలయం వరకు రోడ్డు మరియు డ్రైనేజీ పనులను త్వరగా పూర్తయ్యేలా చూడాలని డి ఈ ని ఆదేశించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి ఈ సమస్యను చేరవేసి నిధులు మంజూరు చేసే బాధ్యత తీసుకుంటానన్నారు. కాంట్రాక్టర్లను, అధికారులను పరుగులు పెట్టించి.. పనులు చేయిస్తానని కాలనీ వాసులకు హామీఇచ్చారు. అనంతరం కొంపల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ తో మాట్లాడుతూ అతి త్వరగా రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని డ్రైనేజీ, రోడ్డు ఏర్పాటు కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేయిస్తామన్నారు. పర్యవేక్షించిన పలు కాలనీల సమస్యలను మున్సిపల్ కమిషనర్ కు తెలిపి త్వరగా చర్యలు చేపట్టేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, మాజీ కౌన్సిలర్ శివకుమార్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి,చందు నాయక్, కాలనీ అధ్యక్షులు, అసోసియేషన్ అధ్యక్షులు, వివిధ కాలనీ వాసులతో పాటు తదితరులు పాల్గొన్నారు

## మార్కండేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలి

ఇబ్రహీం పట్నం మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు చాట్ల గణేష్



**షణ్ముఖ వెలుగు ఇబ్రహీం పట్నం మండల ప్రతినిధి జనవరి 30** ఫిబ్రవరి 1 న మండల కేంద్రంతో పాటు మండలం లోని గ్రామాల్లో పద్మశాలి సంఘాల సభ్యులు మార్కండేయ జయంతి సందర్భంగా మార్కండేయ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు చాట్ల గణేష్ మండలంలో ఉన్న పద్మశాలి కుల బాంధవులకు విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పద్మశాలి ఐక్యతకు నిదర్శనం మార్కండేయ జయంతి అని, జయంతి ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. మండల గ్రామాల్లో పద్మశాలి ఐక్యతను చాటాలని అయన పేర్కొన్నారు. . ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గం సభ్యులు కంఠం రాజ్ కుమార్, బుస రమేష్ , ఉడుత రాజు, గంగాధర్, మారుతి,శ్రీధర్ ,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిర్మించిన ప్రార్థన మందిరాన్ని వెంటనే తొలగించాలి

- హిందూ సంఘాల నాయకులు వినతి





**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు జనవరి 30:** జగిత్యాల రూరల్ మండలం ధర్మారం గ్రామంలో సర్వే నెంబర్ 241 గల భూమిలో అక్రమంగా ఓ ప్రార్థనా మందిరాన్ని నిర్మించి అందులో ప్రతిరోజు ప్రార్థనలు చేస్తూ అన్య మత ప్రచారం చేస్తూ అక్కడున్న ప్రజలను మత మార్పిడిలు చేస్తున్నారని వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని జగిత్యాల రూరల్ తహసిల్దార్ శ్రీనివాస్ కు అక్రమంగా కట్టిన ప్రార్థనా మందిరాన్ని తొలగించాలని హిందూ సంఘాల నాయకులు ఎమ్మార్వో కు వినతిపత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్ సహా కార్యదర్శి గాజోజు సంతోష్ హిందూ వాహిని రాష్ట్ర సంపర్క ప్రముఖ్ వేముల సంతోష్ ఇటు నేని రమేష్ రాగిల్ల సత్యనారాయణ గంగాధర్, రాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## వేముల కుర్తి లింక్

# రోడ్డు పనులు ప్రారంభించాలి

**రోడ్డు భవనాల శాఖ మంత్రి, ప్రభుత్వ విప్ కు వినతి**



**షణ్ముఖ వెలుగు ఇబ్రహీంపట్నం ప్రతినిధి జనవరి 30:** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలం లోని వేముల కుర్తి - ఇబ్రహీం పట్నం గ్రామల మధ్య ఉన్న లింక్ రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని ఇబ్రహీం పట్నం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశెట్టి రాజారెడ్డి గురువారం హైదరాబాద్ లోని గాంధి భవన్ లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు శాఖ, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కు వినతి పత్రాలు సమర్పించారు. గత కొన్ని సంవత్సరాల కాలం నుండి వేముల కుర్తి- ఇబ్రహింపట్నం రహదారి 1.4 కిలో మీటర్లు మేర రహదారి పనులు జరగక అసంపూర్తిగా నిలిచి పోయాయని , ఇబ్రహింపట్నం మండల కేంద్రానికి వెళ్లాలంటే ప్రజలు ఇక్కట్లు పడుతున్నారని వారికి వివరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట మనోజ్, కొమ్ముల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కమలం... అదిరిపోయే వ్యూహం

-మొదటిపేజీ తరువాయి

స్థానాలనే గెలివాలనే లక్ష్యంతో ముందుకెళ్తోంది. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌ల సారధ్యంలో బీజేపీ నేతలు జనాల్లోకి పార్టీ తీసుకెళ్లేందుకు శ్రమిస్తున్నారు. త్వరలో జరగబోయే శాసనమండలి, గ్రామ పంచాయతీ ఎన్నికలనే లక్ష్యంగా పెట్టుకుని ముందుకు వెళ్తున్నారుశాసనమండలిలో బలం పెంచుకునేలా బీజేపీ ప్రణాళికలు రచిస్తోంది. త్వరలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ స్థానాలకు కైవసం చేసుకునేందకు పార్టీ నాయకులను, కార్యకర్తలను సిద్ధం చేస్తోంది. ఇప్పటికే ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్ సెగ్మెంట్లకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించన విషయం తెలిసిందే. అధికారంలో ఉన్న రేవంత్ సర్కార్, ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకిత ఉందనే ప్రచారాన్ని మొదలుపెట్టింది. మంచి అవకాశాన్ని వదులుకోవద్దని పార్టీ కార్యకర్తలు, నాయకులతో చెప్పుకొస్తుంది.మూడు చోట్ల అభ్యర్థులను గెలిపించేలా శాయశక్తులా కష్ట పడాలని అధిష్టానం కోరుతున్నది. అంతే కాకుండా వారం రోజుల్లో ప్రచార కమిటీలు, అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా బాధ్యులను నియమించుకునేందకు కసరత్తు కూడా ప్రారంభించనుంది. కాగా.. పార్టీ తరఫున ఇప్పటికే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నల్గొండ- వరంగల్- ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి పులి నరోత్తం రెడ్డి, కరీంనగర్- నిజామాబాద్ ? ఆదిలాబాద్- మెదక్ టీచర్ సెగ్మెంట్ కు ముల్క కొమురయ్య పేర్లను ప్రకటించిన విషయం తెలిసిందే. అభ్యర్థులంతా తమ నియోజకవర్గాల పరిధిలో ప్రచారం మొదలుపెట్టేందుకు సిద్ధమయ్యారు.

ఇప్పటికే.. టీచర్లు, గ్రాడ్యుయేట్లతో సమావేశాలు నిర్వహిస్తున్నారు.ఇప్పటికే బీజేపీ అభ్యర్థుల విజయం కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. ఇప్పటికే పలు సార్లు బీజేపీ సమావేశాలు నిర్వహిస్తుంది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్లతో సమావేశించింది. బండి సంజయ్, రాజ్యసభ సభ్యులు కె.లక్ష్మణ్, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖ తివారీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ప్రేమేదంర్, కాసం వెంకటేశ్వర్లు, మనోహర్ రెడ్డి, గరికపాటి మోహన్ రావు, పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎమ్మెల్యే పాయల్ శంకర్, పాల్వాయి హరీష్ బాబు, రామారావు పటేల్, తదితర కీలక నాయకులతో సమావేశం నిర్వహించింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు చోట్ల అభ్యర్థులను గెలిపించాలనే లక్ష్యంతో బీజేపీ ముందుకెళ్తోంది.

## వేయి గొంతుకలు లక్ష డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయండి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు- బొల్లం జ్యోతి



**షణ్ముఖ వెలుగు హైదరాబాద్ సర్కిల్ ప్రతినిధి జనవరి 30:** ఫిబ్రవరి 7 తేదీన జరిగే వేయి గొంతుకలు లక్ష డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ గారి నేతృత్వంలో ఈరోజు ఎల్బీనగర్ చౌరస్తా నుండి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల వరకు మేడి పాపయ్య మరియు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బొల్లం జ్యోతి మరియు ఇతర నాయకులు దండోరా వేస్తూ కాలినడకన ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు . .అనంతరం మేడి పాపయ్య మరియు బొల్లం జ్యోతి లు మాట్లాడుతూ ఫిబ్రవరి 7 తారీఖున జరిగే ఈ మహా కార్యక్రమానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వీకరించి పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర, వివిధ జిల్లాల, మహిళా, నాయకులు , ఎమ్మార్పీఎస్ కవులు కళాకారులు మేధావులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## దొంగతనం చేసిన ఇద్దరు వ్యక్తులు అరెస్టు రిమాండ్ కు తరలింపు

**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి జనవరి 30:** ఎల్లారెడ్డి పేట మండల నారాయణపూర్ గ్రామంలోని ఈనెల 28 తారీఖున ఇంట్లో దొంగతనం జరగగా దొంగతనం కేసులో ఇద్దరినీ అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని ఎస్సై రమాకాంత్ తెలిపారు. ఎస్సై రమాకాంత్ తెలిపిన వివరాల ప్రకారం వంగల లక్ష్మారెడ్డి తండ్రి మోహన్ రెడ్డి ఈ నెల 24 రోజున క్యాన్సర్ వ్యాధితో చనిపోయాడు. కుమారుడు లక్ష్మారెడ్డి అప్పటి నుంచి ఆ ఇంటిని వదిలిపెట్టి వేరే ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. ఈనెల 28 న లక్ష్మారెడ్డి తన ఇంటికి వెళ్లి చూడగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇల్లు తాళం పగలగొట్టి బీరువాలో నుంచి పదివేల రూపాయలు దొంగలించారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆయన ఫిర్యాదు మేరకు దర్యాప్తులో భాగంగా అదే గ్రామానికి చెందిన అక్క పెల్లి సంజీవ్, పెద్దల మనోజ్ అనే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా జల్సా లకు అలవాటు పడి ఈనెల 27 తేదీ రాత్రి సుమారు 11:30 నిమిషాలకు సతీష్, మనోజ్ ఇద్దరు కలిసి మొదట ఇంటి తలుపుల తాళాలు పగలగొట్టి బీరువాలోని ఉన్న 10000 రూపాయల నగదును దోచుకెళ్ళినట్లు విచారణలో తెలిపారు. వీరి వద్ద 4000 రూపాయలు నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్సై తెలిపారు.

## ఎల్లారెడ్డి పేట ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా గాంధీ వర్ధంతి



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి జనవరి 30:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సత్తయ్య ఆధ్వర్యంలో గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 30, 1948 ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకుల్లో అగ్రగణ్యులు ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారని సత్యము, అహింస లు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలని సహాయ నిరాకరణ, సత్యాగ్రహం అతని ఆయుధాలు కొల్లాయి కట్టి, చేత కర్ర బట్టి, నూలు వడకి, మురికివాడలను శుభ్రం చేసి అన్ని మతాలూ, కులాలూ ఒకటే నని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ రాజు, నవత సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన మరిపెడ పద్మశాలి సంఘం అధ్యక్షుడు దేవర శెట్టి కృష్ణమూర్తి



**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి, జనవరి 30:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో చార్మినార్ ఎక్స్ ప్రెస్ దిన పత్రిక నూతన క్యాలెండర్ ను మరిపెడ పద్మశాలి సంఘం అధ్యక్షుడు దేవర శెట్టి కృష్ణమూర్తి ఆవిష్కరించారు. అనంతరం మరిపెడ పద్మశాలి సంఘం అధ్యక్షుడు దేవర శెట్టి కృష్ణమూర్తి మాట్లాడుతూ నేటి సమాజంలో పత్రికలకు ఎంతో ప్రాధాన్యం ఉందని, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ సమస్యలపై ఎన్నో వార్తా కథనాలతో చార్మినార్ ఎక్స్ ప్రెస్ దినపత్రిక అనతికాలంలోనే ప్రజాదరణ పొందిందని నిజాన్ని నిర్భయంగా వెలికి తీసి వార్త కథనాలు రాయడంలో మంచి ప్రావీణ్యం కలిగినటువంటి దినపత్రిక అని అన్నారు. చార్మినార్ ఎక్స్ ప్రెస్ యాజమాన్యం,రిపోర్టర్లు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం, అధికారుల నాయకుల దృష్టికి తీసుకెళ్తూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న యాజమాన్యానికి, విలేకరులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవర శెట్టి లక్ష్మీనారాయణ, దేవర శెట్టి వెంకన్న, వెల్లే శంకర్, దేవర శెట్టి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## గాంధీ మహాత్ముని అహింసా మార్గం మానవాళికి ఆదర్శం

ఆర్య వైశ్య సంఘం మరిపెడ మండల అధ్యక్షులు తల్లాడ వెంకటరామారావు



**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి జనవరి 30:** మహాత్మ మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అహింసా మార్గం మానవాళికి ఆదర్శమని మహబూబాబాద్ ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షుడు తల్లాడ వెంకట రామారావు అన్నారు. గురువారం గాంధీ వర్ధంతి పురస్కరించుకొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ మహాత్ముడు అహింసా మార్గం ద్వారా బ్రిటిష్ వారిని తరిమి కొట్టి భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకు వచ్చారని ఆయన జీవితాన్ని మనం ఆదర్శంగా తీసుకుని మంచి మార్గంలో నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తిపిరిశెట్టి గోవర్ధన్, సిటీ అధ్యక్షుడు కంది బండ ప్రసాద్, కిరాణా, వర్తక అసోసియేషన్ అధ్యక్షుడు కర్లపాటి మధు మరియు సభ్యులు తల్లాడ సురేష్ వోబిలి శెట్టి వేణు, బొల్లం గణేష్, బుద్ధా శ్రీనివాస్, సోమా శ్రీనివాస్, గ్రెపల్లి జానకి రాములు, గ్రేపల్లి నగేష్, కటకం కనుక శేఖర్, తదితరులు పాల్గొన్నారు

## ట్యాంక్ బండ్ చుట్టూ స్కైవాక్

-మొదటిపేజీ తరువాయి

తరహాలో రాష్ట్రంలోనూ పర్యాటకరంగం నుంచి వచ్చే ఆదాయం పెరిగితేనే తెలంగాణ ఆర్థిక వ్యవస్థ మరో దశకు చేరుకుంటుందని తెలిపారు.

**ట్యాంక్ బండ్ చుట్టూ స్కైవాక్**

హుస్సేన్ సాగర్ పరిసరాల్లోని సంజీవయ్య, ఎన్టీఆర్, ఇందిరా పార్కులను కలుపుతూ ట్యాంక్ బండ్ చుట్టూ స్కైవాక్, పర్యాటక వలయాన్ని ఏర్పాటు చేయాలన్నారు. కవ్వాల్, అమ్రాబాద్ పులుల అభయారణ్యాలను సఫారీ టూరిజానికి అనుగుణంగా తీర్చిదిద్దాలి. వరంగల్?లోని మేడారం, రామప్ప దేవాలయం, లక్నవరం చెరువులను పర్యాటకంగా అభివృద్ధి చేయాలి. నాగార్జున సాగర్, శ్రీశైలం బ్యాక్ వాటర్?లో కేరళ తరహా హౌస్?బోట్ ఏర్పాటు చేస్తే పర్యాటకుల సంఖ్య పెరుగుతుందని అన్నారు.

**ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేసేలా**

బౌద్ధ పర్యాటక కేంద్రాల్ని కలుపుతూ సర్క్యూట్‌తో పాటు సమ్మక్క, సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు దగ్గర్లో ఉన్న పర్యాటక ప్రదేశాలను సందర్శించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. గోదావరి, కృష్ణా పుష్కరాలకు దేశవ్యాప్తంగా భక్తులను ఆకర్షించేలా అభివృద్ధి చేయాలన్నారు. ముఖ్యంగా ఆదిలాబాద్, వరంగల్, నాగార్జున సాగర్ వంటి ప్రాంతాల్లో ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయలని అధికారులకు తెలిపారు. అనంతగిరితో పాటు ఇతర ప్రాంతాల్లోనూ వసతులు మెరుగుపరచాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, పర్యటక శాఖ ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి స్మితా సభర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో భయంకరమైన రోజులు వచ్చాయి

-మొదటిపేజీ తరువాయి



కనబడుతుందని ఎద్దేవా చేశారు. ప్రజలను మభ్యపెట్టి ఎక్కువకాలం పరిపాలించలేరని స్పష్టం చేశారు. అలవిగాని హామీలిచ్చి ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. గురువారం నాడు నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన ఎమ్మెల్సీ కవిత ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసీ తెలియక హామీలిచ్చామని స్వయంగా అసెంబ్లీ స్పీకర్ అన్నారని గుర్తు చేసన ఎమ్మెల్సీ కవిత... 130 ఏళ్ల చరిత్ర ఉన్నదని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఎలా మోసం చేస్తుందని ప్రశ్నించారు. చేతిలో ఎర్రబుక్కు పట్టికొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ తెలంగాణ పరిస్థితులపై ఎందుకు మాట్లాడడం లేదని నిలదీశారు. గతంలో తెలంగాణను ఆంధ్రలో కలిసి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కూడా అదే ఒరవడిని కొనసాగిస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ చరిత్ర మొత్తం మోసాల చరిత్ర, దగా చరిత్ర అని విరుచుకుపడ్డారు.

## తెలంగాణ పర్యటనకు రాహుల్




-మొదటిపేజీ తరువాయి

పీఠాన్ని మరోసారి కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందన్నారు. మహాత్మా గాంధీ కలలు కన్నా సమానత్వం కోసం సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్నామని, కుల గణనను ప్రతిపక్షాలు ఎన్ని విధాలుగా అడ్డుకోవాలని చూసిన పూర్తి చేశామన్నారు. ఫిబ్రవరి 5న కులగనన రిపోర్టు క్యాబినెట్ సబ్ కమిటీ కి అందుతుందని, రిజర్వేషన్ల పెంపుపై క్యాబినెట్ లో చర్చిస్తామని పీసీసీ చీఫ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం దూర దృష్టితో విదేశీ కంపెనీల నుండి పెట్టుబడును సాధించిందని, టిఆర్ఎస్ హయాంలో రియల్ ఎస్టేట్ పూర్తిగా పడిపోయిన వైనాన్ని రియల్టర్లు గమనించాలని కోరారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలను గాడిలో పెట్టేందుకు కృషి చేస్తుందని, బీఆర్ఎస్ మాదిరిగా హామీలు అమలు చేయకుండా తాము వదిలి వేయలేదన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి సంబంధించి ఇప్పటికే ముగ్గురు అభ్యర్థుల పేర్లతో అధిష్టానానికి నివేదిక ఇచ్చినట్లు, రెండు మూడు రోజుల్లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రకటిస్తామని మహేష్ గౌడ్ తెలిపారు. ఫిబ్రవరి రెండవ వారంలో సూర్యాపేట జిల్లాలో భారీ బహిరంగ సభను నిర్వహించడం జరుగుతుందని, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సభలో పాల్గొంటారని తెలిపారు. ఇక దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గురించి మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. వైయస్సార్ కు ఉన్నంత అభిమానులు ఎవ్వరికీ లేరని, ఈ విషయం తన వ్యక్తిగత అభిప్రాయం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ అమలు చేస్తే, ఓర్వలేక బీఆర్ఎస్ నేతలు అబద్ధపు ప్రచారాలు సాగిస్తున్నారన్నారు.

## దిగాలుగా పల్లీ రైతులు

**మహబూబ్ నగర్ :** తిను బండారమైన వస్తువైనా ఏదైనా తయారుచేసిన ఆ వస్తువు డిమాండ్ ను పరిగణలోకి తీసుకుంటూ ధరను నిర్ణయించడం తయారీదారుడి హక్కుగా పరిగణిస్తాం. ఇది నిజం కూడా ఇది అందరూ ఒప్పుకుంటారు. ఒక్క రైతు విషయంలో మాత్రం పండించిన పంటకు వ్యాపారస్తులు ధనం నిర్ణయిస్తారు. మార్కెట్లో తయారుచేసిన వ్యక్తికి హక్కు ఉంది. అవసరం ఉంటే కొనండి... లేదంటే మానేయండి అనే విధంగా వివిధ వ్యాపారాల్లో వ్యాపారస్తులు తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఒక్క రైతు విషయానికి వస్తే మాత్రం మీరు పండించిన పంటకు ధర గింతే ? మీకు ఇష్టమైతే ఇవ్వండి లేదంటే తీసుకుపోండి ? అనే విధంగా వ్యాపారస్తులు రైతులతో వాదిస్తున్న దాఖలాలు లేకపోలేదు. నాలుగు నుంచి ఆరు మాసాలు శ్రమించి పండించిన పంట దిగుబడి అంతంత మాత్రమే ఉండి ధరలు కూడా లేకపోవడంతో వేరుశనగ రైతు కన్నీటి పర్వతమవుతున్నారు. రాత్రి పగలు శ్రమించి పండించిన వేరుశనగకు ఆశించిన మేరకు ధరలు లేకపోవడంతో రైతుల ఆవేదన అంతా ఇంతా కాదు. పల్లి కొనుగోలు చేయు సమయంలో అధిక ధరకు విక్రయించిన వ్యాపారస్తులు, రైతు విక్రయించినప్పుడు వ్యాపారస్తులు కొనే సమయంలో మాత్రం ధర ఎందుకు లేదని రైతుకు ఎప్పటికీ దొరకని సమాధానంగా ప్రశ్న మిగిలిపోతుంది. మహబూబ్ నగర్ మార్కెట్ యార్డ్ కు చాలా ప్రత్యేకత ఉంది. జిల్లా నలుమూలల నుంచి కాకుండా ఇతర జిల్లాల నుంచి అత్యధికంగా పల్లి ఈ మార్కెట్ యార్డ్ కు చేరుకుంటుంది. రోజు దాదాపు 5000 క్వింటాళ్లు పల్లి ప్రస్తుతం వస్తుంది. మంగళవారం మొత్తం 4848 పల్లి మార్కెట్ కు చేరుకుంది. అత్యధిక ధర 6526 రాగ అత్యల్పంగా దాటిన కేవలం అతి తక్కువ పనికి మాత్రమే రూ 3506 ధర రావడం జరిగింది. అత్యధికంగా పెద్ద మొత్తంలో కొనుగోలు చేయుచున్న పల్లికి రూ 3500 నుంచి రూ 5 వేల మధ్య మాత్రమే ధర పలుకుతుంది. తక్కువ స్థాయిలో మాత్రమే రూ 6600 వరకు క్వింటాల్ కు ధర పలుకుతుంది. దీంతో రైతన్న పెట్టుబడి కూడా రావడం లేదని, ఇలా అయితే ఎలా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు పంటను పండిస్తారు... వ్యాపారస్తులు ఎంత చెబితే అంతకు అమ్ముకుంటారు... ఇది మా కర్మ ఇంకా ఏం చేస్తాం అనుకుంటూ వెళ్లిపోతారు.. ఈ దృశ్యాలు, ఆవేదన శ్రమించి పండించిన పంట విక్రయించిన ప్రతిసారి రైతులు కలత చెందుతున్నారు. పల్లి కొనుగోలు చేయుసమయంలో అన్ని విత్తనాలు అందుబాటులో ఉంచిన మాదిరిగానే, పల్లి విత్తనాలు కూడా ప్రభుత్వం

## మహాత్మా... బూటకపు హామీలతో ప్రజలను

# మోసం చేస్తున్న కాంగ్రెస్ పాలకులకు సద్బుద్ధిని ప్రసాదించు





-ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జనవరి 30:** తెలంగాణలోని అమాయక ప్రజలను 420 బూటకపు హామీలతో మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నేటికీ 420 రోజులు పూర్తయినందున ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేలా ఈ పాలకులకు బుద్ధిని ప్రసాదించు మహాత్మ అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బిఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో జీడిమెట్ల గ్రామ చౌరస్తా వద్ద నిర్వహించిన మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేత కార్యక్రమానికి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్, నాయకులు, కార్యకర్తలతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అధికారమే లక్ష్యంగా, ప్రజలు ఏమైపోతే మాకేంటి అనే రీతిలో అమలుకు సాధ్యం కానీ హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.

అభయహస్తం అంటూ అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే తెలంగాణ ప్రజల పాలిట బస్మాసుర హస్తంగా కాంగ్రెస్ పాలన తయారయింది. బతుకమ్మ చీరలతో తెలంగాణ ఆడపడుచులకు గౌరవం కల్పిస్తూనే, మరోపక్క చేనేత కార్మికుల సంక్షేమ నాయకుడిగా కెసిఆర్ నిలిస్తే.... ఈ పాలకులు మాత్రం బతుకమ్మ చీరల పంపిణీని బంద్ చేసి 30 మంది చేనేత కార్మికుల ఆత్మహత్యలతో నేతన్నల పాలిట యమకింకరులు గా మారారు. మూసీ ప్రక్షాళన అంటూ పేద ప్రజలు ఎంతో ఇష్టంగా కట్టుకున్న ఇండ్లను కూల్చివేస్తూనే అభివృద్ధి పేరుతో తెలంగాణ ప్రజలను సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు అదే మూసీ లో కలపడం ఖాయం మార్పు పేరుతో అమాయక ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకుల్లారా.... మీ అనాలోచిత నిర్ణయాలతో గత 420 రోజుల మీ పాలనలో వందమంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకోవడమేనా మీరు కోరుకున్న ఈ మార్పు. ఇదేనా మీరు చూపిస్తామన్న అసలైన మార్పు. గురుకులాలలో పౌష్టికాహారాన్ని అందిస్తూ ఉన్నత చదువులు అభ్యసించాలన్న నిరుపేద విద్యార్థుల కలను నెరవేర్చిన ఘనత అధినేత కేసిఆర్ అయితే, పురుగులన్నం తో 55 మంది విద్యార్థులను పొట్టన పెట్టుకున్న ఘనకీర్తి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుంది. రైతే దేశానికి వెన్నుముక అని నమ్మి గత పాలకుల పాలనలో దండగగా మారిన వ్యవసాయాన్ని మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి పథకాలతో పండుగగా మార్చిన గొప్ప దార్శనికులు, తెలంగాణ రాష్ట్ర సాధకులు కెసిఆర్ . కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అధికారమే లక్ష్యంగా మేము అధికారంలోకి వస్తే రైతు భరోసా కు 15 వేలు, రైతు కూలీలకు 12 వేలు ఇస్తామని రైతులను నమ్మించి గొంతు కోసింది. రైతు భరోసాను పెంచే విషయం పక్కకు పెడితే ఉన్న 12 వేలకు కూడా అర్హతల పేరిట అడ్డగోలు కొర్రీలను పెడుతూ ఒకసారి సంక్రాంతి, మరోసారి జనవరి 26, ఇంకొకసారి మార్చి 31 అంటూ రైతులను బూటకపు మాటలతో మోసం చేస్తున్నారే తప్పా రైతు పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుంది అన్న నమ్మకం రైతన్నకు ఇసుమంతైనా లేదు.

కానీ నేడు ఈ కాంగ్రెస్ పాలకులు మాత్రం గ్రామసభలు, వార్డు సభల పేరుతో నానా హైరాన చేస్తూ జాబితాలను ప్రకటిస్తూ మరోసారి తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అసలు వాళ్లు వెల్లడించే జాబితా అర్హుల జాబితానా...? దరఖాస్తుదారుల జాబితానా...? అనేది వారికే స్పష్టం లేదు. సంక్షేమ పథకాల విషయంలో మంత్రుల మాట ఎవరికి వారే... యమునా తీరే అన్నట్టుగా తయారైంది.

ప్రభుత్వం సంక్షేమం విషయంలో తెలంగాణ ప్రజలను మోసం చేయకుండా ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చే వరకు ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్ , పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, బిఆర్ఎస్వి ప్రెసిడెంట్ దండుగుల అఖిల్, ఉపాధ్యక్షులు కొర్ర ప్రవీణ్ నాయక్, మహేష్, రతన్, రవి కిరణ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంజయ్ టార్గెట్ గద్దరా... ఈటెలా?

**హైదరాబాద్ :** తెలంగాణ గట్టుపై ఇంట్రెస్టింగ్ పాలిటిక్స్ నడుస్తున్నాయి. ఏడాది కాలంగా నడుస్తోన్న ట్రయాంగిల్ పొలిటికల్ ఫైట్‌లో భాగంగా ప్రతీ టాపిక్‌ను టాక్ ఆఫ్ ది స్టేట్‌గా మార్చేస్తున్నారు నేతలు. ఇప్పుడు లేటెస్ట్‌గా గద్దర్‌కు పద్మ అవార్డుపై నైజాం గడ్డ మీద హైవోల్టేజ్ పొలిటికల్ హీట్ కొనసాగుతోంది. గద్దర్‌కు ఎందుకు పద్మ అవార్డు ఇవ్వరంటూ కేంద్రాన్ని..సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తే..సెంట్రల్ మినిస్టర్ బండిసంజయ్ సీన్‌లోకి ఎంట్రీ ఇచ్చి తూటా పేల్చేశారు. గద్దర్‌కు అవార్డు ఎలా ఇస్తాం..ఆయన మావోయిస్ట్ భావజాలం ఉన్న వ్యక్తి, ఎంతోమంది చావులకు కారణమయ్యాడు అంటూ బాంబ్ పేల్చారు. బరాబర్ నక్సలైట్ భావజాలం ఉన్న గద్దర్‌కు అవార్డు ఇచ్చేదే లేదంటూ తేల్చి చెప్పారు. దీంతో గద్దర్ సెంట్రిక్‌గా బండి సంజయ్ కామెంట్స్ బేస్‌గా తెలంగాణ రాజకీయం రసవత్తరంగా మారుతోంది. గద్దర్‌కు పద్మ అవార్డులపై బండి సంజయ్ వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా కంటిన్యూ అవుతున్నాయి. సీఎం రేవంత్‌కు కౌంటర్ ఇవ్వాలనే ఉద్దేశంతోనే సంజయ్ మాట్లాడారా లేదా ఏదైనా వ్యూహం ఉందా అన్న డౌట్స్ వ్యక్తం అవుతున్నాయి. నక్సలైట్ భావజాలం ఉన్న గద్దర్‌కు పద్మ అవార్డు ఇవ్వబోమన్న సంజయ్ వ్యాఖ్యలను కాంగ్రెస్ అస్త్రంగా మలుచుకుంటోంది. గద్దర్‌కు అవార్డు ఇవ్వరు కానీ..వామపక్ష భావజాలం ఉన్న ఈటలకు ఎమ్మెల్యే, ఎంపీ టికెట్ ఇస్తారు..పైగా బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఈటల రాజేందర్ పేరును పరిశీలిస్తారా అంటూ ..హస్తం పార్టీల నేతలు గళమెత్తుతున్నారు. దీంతో గద్దర్‌కు పద్మ అవార్డు ఇష్యూ ఏమో గానీ..అటు ఇటు తిరిగి ఈటలకు బాణం ఎక్కుపెట్టినట్లైందన్న టాక్ వినిపిస్తోంది. రేవంత్ రెడ్డికి వ్యాఖ్యలకు సమాధానంగా బండి సంజయ్ మాట్లాడిన మాటలు..బీజేపీలోని ముఖ్యనేతకు తాకాయన్న చర్చ జరుగుతోంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక కసరత్తు క్లైమాక్స్‌కు చేరింది. స్టేట్ ప్రెసిడెంట్‌గా ఈటల రాజేందర్ పేరు దాదాపుగా కన్ఫామ్ అయిందన్న టాక్ కూడా వినిపిస్తోంది. సరిగ్గా ఇదే టైమ్‌లో సంజయ్ చేసిన వ్యాఖ్యలు ఈటలకు గుచ్చుకుంటున్నాయట. అనుకోకుండానో..లేక గద్దర్‌కు



అవార్డు ఇవ్వబోమని చెప్పే ఫ్లోలోనో..నకలైట్ భావజాలం అని బండిసంజయ్ ప్రస్తావించడం ఈటలకు హెడెక్‌గా మారిందట. ఈటల రాష్ట్ర అధ్యక్షుడు కావడానికి ముందు నుంచి వస్తున్న అడ్డంకి ఆయన రాజకీయ నేపథ్యమే. అదే వామపక్ష భావజాలం. రాజకీయాల్లోకి వచ్చే కంటే ముందు ఈటల, ఆయన భార్య జమున ఖఆూజలో పనిచేశారని చెప్తుంటారు. దీన్నే సాకుగా చూపి ఈటలకు రాష్ట్ర అధ్యక్ష పగ్గాలు దక్కకుండా ఆర్ఎస్ఎస్ బ్యాగ్రౌండ్ ఉన్న నేతలు అడ్డుకుంటున్నారన్న ప్రచారం జరుగుతూ వస్తోంది. ఇదే టైమ్‌లో సంజయ్ పేల్చిన బాంబ్ ఇంటా..బయట పొగ లేపుతోందట. కాంగ్రెస్ ఈటల నేపథ్యాన్ని ప్రస్తావిస్తూ బీజేపీని, సంజయ్‌ని ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేస్తుంటే..బండిసంజయ్ కాంగ్రెస్‌కు కౌంటర్ ఇచ్చే క్రమంలో..ఈటలకు బాణం ఎక్కుపెట్టారన్న టాక్ వినిపిస్తోంది. సంజయ్ అనుకున్న లక్ష్యం నెరవేరిందని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఇప్పటివరకు సంజయ్ హిందువుల ఓటు బ్యాంక్ పోలరైజేషన్‌పైనే మాట్లాడుతూ వచ్చారు. ఇప్పుడు గద్దర్ విషయంలో చేసిన వ్యాఖ్యలు నక్సల్స్‌ను వ్యతిరేకించేవారిని తమవైపునకు తిప్పుకునేలా ఉన్నాయని అంటున్నారు. చాలామంది కాంగ్రెస్ నేతల తండ్రులను నక్సల్స్ చంపారని చెబుతున్నారు. మంత్రి శ్రీధర్‌బాబు తండ్రి శ్రీపాదరావు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి, ఆనాటి కాంగ్రెస్ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి లాంటి నేతలు నక్సలైట్ల కాల్పుల్లో చనిపోయిన విషయం మర్చిపోవద్దంటున్నారు బీజేపీ నేతలు. కాంగ్రెస్ నేతలే కాదు..చాలా మంది అమాయకులు, హిందుత్వ భావజాలం ఉన్న వ్యక్తుల చావులకు కారణమైన..నక్సల్ భావజాలం ఉన్న గద్దర్‌కు పద్మ అవార్డు ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారు. సంజయ్ వ్యాఖ్యల వెనుక ఉన్న మర్మం ఏంటన్న దానిపై గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈటల రాజేందర్ రాష్ట్ర అధ్యక్షుడు అవ్వడాన్ని ఓ వర్గం బీజేపీ నేతలు అడ్డుకుంటున్నారన్నది ఓపెన్ సీక్రెట్. ఆ నేతలకు ఇప్పుడు కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలు అస్త్రంగా మారాయి. వామపక్ష ఐడియాలజీ ఉన్న ఈటల రాజేందర్‌కు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు ఎలా ఇస్తారని పార్టీలో ఇంటర్నల్‌గా వాయిస్ వినిపిస్తున్న బీజేపీ నేతలకు, కాంగ్రెస్ నేతల టోన్ కూడా యాడ్ అవుతుందన్న చర్చ నడుస్తోంది. అయితే తాను చేసిన వ్యాఖ్యలు ఈటలకు తాకేలా ఉన్నాయన్న చర్చ నేపథ్యంలో బండిసంజయ్ క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. గద్దర్ నక్సలైట్‌గా పనిచేశారని..ఈటలది వామపక్ష భావజాలమని.. అవి రెండు వేర్వేరు అని చెప్పుకొస్తున్నారు సంజయ్. ఈటల రాజేందర్ మావోయిస్టు కాదని..కమ్యూనిస్టు భావజాలం వేరు..మావోయిస్టుగా చేయడం వేరని క్లారిటీ ఇస్తున్నారు. ఏది ఏమైనా సంజయ్ చేసిన వ్యాఖ్యలు ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లుగా ఉన్నాయని పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చ జరుగుతోంది. గద్దర్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలు అటు రేవంత్ రెడ్డికి నేరుగా కౌంటర్ ఇవ్వగా ఇన్ డైరెక్ట్‌గా సొంత పార్టీలో అధ్యక్ష పదవి ఆశిస్తున్న ఈటలకు కూడా తాకాయని అంటున్నారు. అంతేకాదు గద్దర్‌కు అవార్డు ఇవ్వబోమని చెప్పి..నక్సలైట్ల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన కాంగ్రెస్ నేతల కుటుంబాల మనసు గెలుచుకున్నారని అని కూడా చర్చించుకుంటున్నారు. సంజయ్ కామెంట్స్‌పై మాత్రం గద్దర్ అభిమానులు, వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు మండిపడుతున్నాయి. బండి వ్యాఖ్యలకు సపోర్ట్ చేసే వారు కూడా ఉన్నారు. అయితే గద్దర్‌కు పద్మ అవార్డు ఇష్యూ ఇంకా ఎటువైపు టర్న్ తీసుకుంటుందో..ఎన్నాళ్లో పొలిటికల్ హాట్ టాపిక్‌గా కొనసాగుతుందో చూడాలి మరి.

## కోమటిరెడ్డి ఫ్రస్టేషన్ బుగ్గకారు కోసమేనా

**నల్గొండ :** కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి. ఆయనేం మాట్లాడినా ఆయన మాటలకు అర్థాలే వేరు అన్నట్లుగా ఉంటుంది సీన్. అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న రాజగోపాల్‌రెడ్డి.. ఇప్పుడు ప్రతిపక్ష పార్టీ రాగం పాడుతున్నారు. పైగా సొంత ప్రభుత్వంపై సెటైర్లు వేస్తున్నారు. కేసీఆర్ ఉన్నప్పుడే మంచిగుండే అని ప్రజలు అంటున్నారని మెచ్చుకుంటున్నారు. ప్రభుత్వ పథకాలకు పెట్టిన రూల్స్‌పై ఓపెన్‌గానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సదరు ఎమ్మెల్యే అసమ్మతి రాగం వెనుక ఆంతర్యం ఏంటన్నదే ఇప్పుడు రాజకీయవర్గాల్లో ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. మంత్రివర్గంలో చోటు కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్న ఈ ఎమ్మెల్యే..ఎంతకీ క్యాబినెట్ ఎక్స్‌ప్యాన్షన్ కాకపోవడంతో ఫ్రస్టేషన్‌లోనే అలా మాట్లాడి ఉంటారులే అని కాంగ్రెస్ నేతలు గుసగుసలు పెట్టుకుంటున్నారు. వ్యాఖ్యలు, ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేస్తూ పొలిటికల్ అట్రాక్షన్‌గా నిలిచే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈసారి ఏకంగా అధికారిక కార్యక్రమంలో, అందులోనూ ప్రజల సమక్షంలో బహిరంగంగానే సొంత ప్రభుత్వంపై సున్నితంగా విమర్శలు చేశారు. సంక్షేమ పథకాలు ప్రారంభించిన నేపథ్యంలో తన నియోజకవర్గంలోని చౌటుప్పల్ మండలం మసీదు గూడెంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. తమ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క పథకానికి కూడా సరిగ్గా న్యాయం చేయలేకపోతున్నామని చెప్పుకొచ్చారు. అందుకే గ్రామాల్లో ప్రజలు తమ ప్రభుత్వాన్ని తిడుతున్నారని, కేసీఆర్ ప్రభుత్వమే బాగుండేదంటున్నారని సంచలన కామెంట్స్ చేశారు. గ్రామ సభల్లో కూడా జనాలు అధికారులను నిలదీశారని రాజగోపాల్ రెడ్డి..గుర్తు చేయడం మరింత చర్చనీయాంశమవుతోంది. రైతు బంధును 15వేలకు పెంచి ఇస్తామని..కూడా కొంత దుమ్మా కొట్టామంటూ మరో సెటైర్ వేశారు రాజగోపాల్ రెడ్డి. దానికి కారణం మాత్రం రాష్ట్ర ఆర్థిక పరిస్థితులంటూ కవరింగ్ చేసే ప్రయత్నం చేశారు. మరోవైపు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం గురించి, వాటికి పెట్టిన రూల్స్ గురించి కూడా ఎద్దేవా చేస్తూ మాట్లాడారు. రైతు కూలీలకు 12 వేలు ఇచ్చే స్కీమ్ కు రూల్స్ ఎందుకు పెట్టారో అర్థం కావట్లేదన్నారు రాజగోపాల్ రెడ్డి. చాలా మంది తమకు రుణమాఫీ కాలేదని, రైతు బంధు రాలేదని.. ప్రభుత్వాన్ని తిడుతున్నారని చెప్పారు. రుణమాఫీ చేసిన తర్వాత కూడా కేసీఆర్ పాలనే బాగుండే అని మెచ్చుకుంటున్నారని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సొంత ప్రభుత్వ పథకాలపై సెటైర్లు వేయడం..కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు మెచ్చుకుంటున్నారని చెప్పడం పొలిటికల్ హాట్ టాపిక్ అవుతోంది.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com